**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 287 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 10 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## కేజ్రీవాల్, సిసోదియా, కవితలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

దిల్లీ మద్యం కేసు విచారణ ఈ నెల 16కి వాయిదా

సాక్ష్యాధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్న సీబీఐ



- మిగతా 2లో

## సరిపడా నిల్వలున్నాయ్.. పెట్రో ధరలు పెరగవ్

సరిపడా నిల్వలున్నాయ్

కేంద్రం స్పష్టీకరణ



దిల్లీ: దేశంలో పెట్రో ధరలు ఇప్పటికిప్పుడు పెరగబోవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. చమురు కంపెనీలవద్ద సరిపడా నిల్వలున్నాయని వెల్లడించాయి. ప్రపంచ చమురు మార్కెట్లను

- మిగతా 2లో

## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం...

పాత పార్టీలను తుడిచిపెట్టిన

బాలెన్ షా పార్టీ



- నేపాల్ ఎన్నికల్లో యువ పార్టీ ఆర్ఎస్పీ ప్రభంజనం
- మూడింట రెండొంతుల మెజారిటీ దిశగా ఆ పార్టీ పయనం
- మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా అనేకమంది హేమాహేమీల ఓటమి
- పాత పార్టీల వైఫల్యం, ప్రజాగ్రహమే కారణమంటున్న విశ్లేషకులు
- ప్రధాని అభ్యర్థి బాలెన్ షాకు రికార్డు స్థాయి మెజారిటీ

నేపాల్ రాజకీయాల్లో చారిత్రక శకం ఆవిష్కృతమైంది. కేవలం మూడున్నరేళ్ల క్రితం ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ), పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. దశాబ్దాలుగా పాతుకుపోయిన సంప్రదాయ పార్టీలను

- మిగతా 2లో



## అగ్ని కీలల్లో టెహ్రాన్, ఖోమ్

### ఇరాన్ చమురు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు

వీధుల్లో అగ్ని ప్రవాహం.. ప్రజల హాహాకారాలు

దట్టమైన పొగ, విస్తరిస్తున్న మంటలు

నలుగురు మృతి..

పలువురి పరిస్థితి విషమం

వివరాలు 2లో..



### 25 ఆస్పత్రులపై బాంబుల దాడి

32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపైనా అటాక్

అంబులెన్సులపైనా బాంబు దాడులు

ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాష్టీకం

8 రోజుల వ్యవధిలో 1,200 మంది మృతి

మృతుల్లో 194 చిన్నారులు

200 మంది మహిళలు

10 వేల మందికి పైగా గాయాలు

## భూ సమస్యలన్నీ పరిష్కరిస్తా

- డిసెంబరు నాటికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తాం
- వైకాపా పాలనలో రెవెన్యూశాఖ అస్తవ్యస్తం
- పరిస్థితిని చక్కదిద్దుతున్నాం
- 'మీ భూమి- మీ హక్కు' గ్రామసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు





వైకాపా ప్రభుత్వం రెవెన్యూ శాఖను అస్తవ్యస్తం చేసిం దని.. అందుకే గతంలో ఎన్నడూ లేనన్ని భూసమస్యలు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. డిసెంబరు నాటికి అన్ని రకాల భూసమస్యలను పరిష్కరిస్తానని ప్రకటించారు. నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబురుజు గ్రామంలో సోమవారం 'మీ భూమి-మీ హక్కు' పేరిట నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా

- మిగతా 2లో

## రూ.294 కోట్లతో కృష్ణానది వెంట రిటైనింగ్ వాల్

15 లక్షల క్యూసెక్కుల వరద తట్టుకునేలా డిజైన్

నిర్మాణానికి మంత్రి లోకేశ్ భూమిపూజ



మంత్రి లోకేశ్ చొరవతో మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి కీలక అడుగులు పడుతున్నాయి. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సీతానగరం రైల్వే వంతెన వద్ద కృష్ణానది వెంట రూ.294.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు మంత్రి లోకేశ్ సోమవారం భూమిపూజ చేసి, పైలాన్ ఆవిష్కరించారు. ప్రకాశం బ్యారేజీ దిగువ 0.9 కి.మీ. నుంచి 2.610 కి.మీ. వరకు కృష్ణానది

- మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

- వైసీపీ పాలనను చెత్త పాలనగా అభివర్ణించిన నారాయణ
- ఇప్పటి వరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామన్న మంత్రి
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య

:గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ద రాష్ట్రవ్యాప్తంగా సుమారు



- మిగతా 2లో



## ఏపీ మద్యం కుంభకోణం కేసు..ఈడీ దర్యాప్తు షురూ

విజయవాడ: ఏపీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. సుమారు 2 గంటల పాటు జరిగిన విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా.. ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం అక్రమాలతో ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.4 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు దర్యాప్తు సంస్థ అంచనా వేసింది. అప్పట్లో మద్యం విధానాన్ని పూర్తిగా మార్చివేయడం, ముడుపులు ఇచ్చిన వారికే మద్యం తయారీ

- మిగతా 2లో

# అగ్ని కీలల్లో టెహ్రాన్, ఖోమ్

టెహ్రాన్/వాషింగ్టన్: ఇరాన్ రాజధాని టెహ్రాన్,ఖోమ్ నగరాల్లోని చమురు కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులకు దిగింది. దీంతో ఈ రెండు నగరాలు అగ్ని కీలల్లో చిక్కుకున్నాయి. పెట్రోల్ ట్యాంకులు బద్దలై రోడ్డు పై ప్రవహిస్తుండటంతో రోడ్డుపై అగ్ని నది ప్రవహిస్తున్న దృశ్యం కనిపించింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. దట్టమైన పొగ, విషపూరితమైన వాయువు కారణంగా ఊపిరి ఆడటం కూడా కష్టతరంగా మారింది. ఒక డిపోలో నుంచి లీకైన ఇంధనం మంటలు అంటుకుని వీధుల్లో అగ్నిజ్వాలలు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. దాడుల తర్వాత విషపూరిత పొగ వ్యాపించడంతో ప్రజలు ఇళ్లలోనే ఉండాలని స్థానిక అధికారులు హెచ్చరించారు. వర్షపు నీరు చమురు, పొగతో కలిసిపోవడంతో "ఆమ్ల వర్షం"లాంటి పరిస్థితులు ఏర్పడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ దాడుల ప్రభావంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లో ధరలు భారీగా పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెలకు 100 డాలర్లకు పైగా చేరగా, అమెరి కాలో వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ధర కూడా 114 డాలర్లకు చేరింది. ఇరాన్ చమురు మౌలిక వసతులపై దాడులు కొనసాగితే తామూ అదే విధంగా ప్రతిస్పందిస్తామని ఆ దేశ సైన్యం హెచ్చరించింది. పరిస్థితులు మరింత దిగజారితే చమురు ధరలు బ్యారెల్కు 200 డాలర్ల వరకు పెరిగే అవకాశం ఉందని కూడా పేర్కొంది. ఇదిలా ఉండగా గత వారం సౌదీ అరేబియాలోని ఒక చమురు రిఫైనరీపై ఇరాన్ డ్రోన్ దాడులు జరిపి సట్లు సమాచారం. దీంతో అక్కడి రాస్ తానూరా రిఫైనరీలో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వచ్చింది.

# సరిపడా నిల్వలున్నాయ్.. పెట్రో ధరలు పెరగవ్

నిశితంగా పరిశీలిస్తున్నామని, అయినా పెట్రో ధరలను పెంచబోమని, కొంతకాలంపాటు ప్రస్తుత ఒత్తిడిని చమురు కంపెనీలు భరిస్తాయని వివరించాయి. వచ్చే 6 నుంచి 8 వారాల వరకూ సరిపడినంతగా ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రో నిల్వలున్నాయని వెల్లడించింది.

**గ్యాస్ బుకింగ్ వ్యవధి పెంపు**

ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని కేంద్ర ప్రభుత్వం పెంచింది. ప్రస్తుతమున్న 21 రోజుల వ్యవధిని 25 రోజులకు పెంచుతూ సోమవారం నిర్ణయాన్ని వెలువరించింది. సిలిండర్ల నిల్వలను నియంత్రించడం, వాటిని సమానంగా పంపిణీ చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మన దేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను వినియోగిస్తోంది. 6 వారాల కంటే ముందు దాదాపుగా ఎవరికీ సిలిండర్ అవసరం రాకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఎల్పీజీ నిల్వలూ సరిపడా ఉన్నాయని వెల్లడించాయి.

**ఎరువుల నిల్వలూ ఉన్నాయ్**

రానున్న ఖరీఫ్ సీజనుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) వెల్లడించింది. అయితే గ్యాస్ సరఫరాలో కోత, ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు స్థానికంగా యూరియా ఉత్పత్తిపై ఆందోళనలను రేకెత్తిస్తున్నాయని పేర్కొంది. యూరియా దిగుమతి వ్యయమూ ఇబ్బందికరమేనని అభిప్రాయపడింది. 'ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులు ఖరీఫ్కు సరిపోతాయి. అయితే దిగుమతి చేసుకునే ఎరువులపైనే ఆందోళన ఉంది' అని ఎఫ్ఏఐ డైరెక్టర్ జనరల్ చౌధరి సురేశ్ కుమార్ తెలిపారు. అధికారిక లెక్కల ప్రకారం.. ప్రస్తుతం 2 నెల 6వ తేదీ నాటికి 177.31 లక్షల టన్నుల ఎరువుల నిల్వలున్నాయి. ఇందులో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్పీకేఎస్ నిల్వలున్నాయి.

# కేజ్రీవాల్, సిసోదియా, కవితలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

ఢిల్లీ మద్యం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కె.కవితతోపాటు ప్రతివాదులందరికీ ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీచేసింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జిషీట్లో సరైన ఆధారాలు లేవంటూ ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 23 మంది నిందితులకు విముక్తి కల్పిస్తూ ఫిబ్రవరి 27న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దర్యాప్తు సంస్థ అప్పీల్ దాఖలు చేసింది. దీనిపై ఢిల్లీ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. ఈ కేసు దర్యాప్తు జరిపిన సీబీఐ అధికారులపై శాఖాపరమైన విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ట్రయల్కోర్టు న్యాయమూర్తి జితేంద్ర ప్రతాప్సింగ్ జారీచేసిన ఆదేశాలపై స్టే ఇచ్చింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్మెహతా చేసిన వాదనలను పరిశీలించిన అనంతరం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణకాంతశర్మ ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు."ప్రతివాదులకు వ్యతిరేకంగా సమర్పించిన సాక్ష్యాధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది చెప్పారు. దర్యాప్తు సంస్థకు వ్యతిరేకంగా ట్రయల్కోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు వాస్తవం కాదని పేర్కొన్నారు. సీబీఐ కేసులో నిందితులందర్నీ డిశ్చార్జి చేస్తూ ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో దీంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున దానిపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థ, దర్యాప్తు అధికారిపై ట్రయల్కోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై స్టే విధిస్తున్నాం. ఈ కోర్టులో ప్రస్తుత విచారణ పూర్తయ్యేంతవరకూ ఈడీ కేసుపై విచారణను వాయిదా వేయాలని ట్రయల్కోర్టును ఆదేశిస్తున్నాం" అని పేర్కొంటూ తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేశారు.

**ఢిల్లీ చరిత్రలో అతిపెద్ద కుంభకోణం..**

అంతకుముందు తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ.. దేశ రాజధాని చరిత్రలో జరిగిన అతిపెద్ద కుంభకోణాల్లో ఢిల్లీ మద్యం కేసు ఒకటి అని పేర్కొన్నారు. "మద్యం విధానంలో తమకు అనుకూలమైన నిబంధనలు పొందుపరిచినందుకు నిందితులు ఆమ్ఆద్మీ పార్టీకి చెందిన విజయ్నాయర్కు రూ.100 కోట్లు చెల్లించారు. ఇందులో రూ.44.50 కోట్లు హవాలా రూపంలో బదిలీ చేశారు. ఆ డబ్బు గోవా ఎన్నికల్లో పార్టీ ఫండ్ కింద వెళ్లిందని సీబీఐ శాస్త్రీయ ఆధారాలతో నిరూపించింది. అయినప్పటికీ ట్రయల్కోర్టు న్యాయమూర్తి ఎలాంటి విచారణ చేపట్టకుండానే నిందితులందర్నీ విడుదల చేశారు. ఈ డిశ్చార్జి పిటిషన్లపై విచారణ పూర్తయిన 12 రోజుల్లోనే ట్రయల్కోర్టు న్యాయమూర్తి 600 పేజీల తీర్పు వెలువరించడం విచిత్రంగా ఉంది. అప్రూవర్లు ఇచ్చిన వాంగ్మూలాలను ప్రాథమిక దశలోనే మిగతా సాక్ష్యాధారాలతో సరిపోల్చి చూడాలని చెప్పి న్యాయసూత్రాలను తప్పుగా అన్వయించారు. వాస్తవానికి అప్రూవర్ల వాంగ్మూలాలను ట్రయల్ దశలో మాత్రమే మిగతా ఆధారాలతో సరిపోల్చి చూడాలి. ముడుపుల కోసం నగదును తమ ఆఫీసు నుంచి సేకరించి మధ్యవర్తుల ద్వారా బదిలీ చేసినట్లు అప్రూవర్ దినేశ్ అరోడా చెప్పారు. అశోక్ కౌశిక్ అనే వ్యక్తి ఢిల్లీలోని ఓ చిరునామా నుంచి తాను రెండు పెద్ద బ్యాగుల్లో నగదు తీసుకొచ్చి నిందితుల అడ్రస్లో ఇచ్చినట్లు వాంగ్మూలమిచ్చారు. ఆ విషయాన్ని ట్రయల్కోర్టు ఎక్కడా ప్రస్తావించలేదు. ముడుపులు ఇచ్చిన వారు చెప్పిన అంశాలనే ఢిల్లీ మద్యం విధానంలో చేర్చినట్లు బుచ్చిబాబు వాట్సప్ చాట్స్ ద్వారా నిరూపితమైంది. ఆ చాట్స్లో ఉన్న విషయాలే అప్పటి మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సుల్లో యథాతథంగా వచ్చాయి" అని తుషార్ మెహతా వాదించారు. మద్యం కేసులో అరవింద్ కేజ్రీవాల్, తదితరుల్ని నిర్దోషులుగా ప్రకటిస్తూ ట్రయల్ కోర్టు చేసిన వ్యాఖ్యల్ని కొట్టివేయాల్సిందిగా కోరుతూ ఈడీ.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. గత నెల 27న వెలువరించిన తీర్పులో ఈడీపై కఠిన వ్యాఖ్యలు చేసిందని, ఇలా చేయడం ద్వారా తన పరిధిని అతిక్రమించిందని పిటిషన్లో పేర్కొంది.

## నేపాల్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ ప్రభంజనం...

-మొదటిపేజీ తరువాయి

తుడిచిపెడుతూ, సోమవారం సాయంత్రానికి వెలువడిన ఫలితాల్లో తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఫస్ట్-పాస్ట్-ది-పోస్ట్ (ఎఫ్పీటీపీ) విధానంలో 165 స్థానాలకు గాను 163 స్థానాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, ఆర్ఎస్పీ ఏకంగా 125 సీట్లలో విజయభేరి మోగించింది.ఈ ఎన్నికల సునామీలో మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ సహా ఎందరో రాజకీయ హేమాహేమీలు ఓటమి పాలయ్యారు. ఆర్ఎస్పీ ప్రధాని అభ్యర్థి, ఖాట్మండు మాజీ మేయర్ బాలెన్ షా.. ఓలీకి కంచుకోటగా భావించే ఝాపా-5 నియోజకవర్గంలో ఆయనపై ఘనవిజయం సాధించారు. నేపాల్ పార్లమెంటరీ చరిత్రలోనే ఏ అభ్యర్థికి రానన్ని అత్యధికంగా 68,348 ఓట్లను బాలెన్ షా దక్కించుకోవడం విశేషం. మరోవైపు, నేపాలీ కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థిగా భావించిన గగన్ థాపా కూడా ఆర్ఎస్పీ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారు.ఎఫ్పీటీపీ విధానంలోనే కాకుండా, దామాషా ప్రాతినిధ్య (ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్) పద్ధతిలోనూ ఆర్ఎస్పీ 48 శాతానికి పైగా ఓట్లతో ఆధిక్యంలో ఉంది. ఈ ట్రెండ్ కొనసాగితే, 275 మంది సభ్యులున్న ప్రతినిధుల సభలో ఆర్ఎస్పీ దాదాపు మూడింట రెండొంతుల మెజారిటీతో (సుమారు 184 సీట్లు) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. 1991 తర్వాత ఏ ఒక్క పార్టీ కూడా ఇంతటి భారీ మెజారిటీని సాధించలేదు.

**ప్రజాగ్రహం ఫలితమే ఈ విజయం**

సంప్రదాయ పార్టీల పాలనలో పెరిగిన అవినీతి, బంధుప్రీతి, ఆర్థిక వైఫల్యాలపై ప్రజల్లో తీవ్రమైన ఆగ్రహం వ్యక్తమైందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. "ప్రజా సంస్థలలో నిపుణులకు బదులుగా పార్టీలకు దగ్గరైన వారిని నియమించడం వంటి దుష్పరిపాలనపై ప్రజలు విసిగిపోయారు. పాత పార్టీల నాయకత్వం తమ అహంకారాన్ని వీడకపోవడమే ఈ ఫలితాలకు కారణం," అని రాజకీయ విశ్లేషకుడు రాజేంద్ర మహర్జన్ వ్యాఖ్యానించారు.

# 25 ఆస్పత్రులపై బాంబుల దాడి

ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్, అమెరికా దాడులకు దిగినట్టు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ దాడుల్లో 25 ఆస్పత్రులు ధ్వంసమ య్యాయి. 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ధ్వంసమయ్యాయి. 8 రోజుల వ్యవధిలో ఇజ్రాయెల్ దాడుల్లో 1200 మంది చనిపో యారు. అందులో 194 మంది చి న్నారులు, 200 మంది మహిళలు ఉన్నారు.దాదాపు 10వేలమందికి పైగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలో 1,400 మంది మహిళలు ఉన్నారని ఇరాన్ ఆరోగ్యశాఖ ప్రతినిధి హోసెయిన్ కర్మన్పూర్ తెలిపారు. ఆసుపత్రులు, హెల్త్ సెంటర్లు, ఎమర్జెన్సీ వాహనాలు. రెడ్ క్రెసెంట్ కేంద్రాలు లక్ష్యంగా అయ్యాయి. ధ్వంసమైన ఆస్పత్రు ల్లో 9 పూర్తి స్థాయిలో పని చేయలే వన్నారు. 18 ప్రీహాస్పిటల్ ఎమర్జె న్సీకేంద్రాలు, 14 అంబులెన్సులు, 32 ఫార్మాస్యూటికల్/మెడికల్ సెంటర్లు, 65 పాఠశాలలు, 13 రెడ్ క్రెసెంట్ ఫెసిలి టీలను ధ్వంసం చేశారని వివరించారు.

**7,943 ఇండ్లు ధ్వంసం**

ఇజ్రాయెల్ దాడుల్లో 7,943 ఇండ్లు, 1,617 వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర వైద్య సిబ్బంది మృతిచెందారని ఇరాన్ మీడియా వెల్లడించింది. 33 మంది గాయపడ్డారు. రెండు అంబులెన్సులు ధ్వంసం అయ్యాయి, ఇద్దరు అత్యవసర వైద్య సిబ్బంది మరణించారని వివరించారు. హ్యూమన్ రైట్స్ వాచ్, హెంగావ్, డబ్లూ హెచ్ వో లాంటి సంస్థలు ఆస్పత్రులు, వైద్య సిబ్బంది, పౌరుల భద్రతను కాపాడాలని పిలుపునిచ్చాయి.

**ఆస్పత్రులపై దాడులేంటి: డబ్ల్యూహెచ్ వో**

"ఆసుపత్రులపై దాడులు మానవతా చట్టాలను ఉల్లంఘిస్తాయి... శాంతి మనకు అత్యుత్తమ ఔషధం" అని డబ్ల్యూ హెచ్వో డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అదానోమ్ ఘెబ్రియేసస్ హెచ్చరించారు

**7,943 ఇండ్లు ధ్వంసం**

ఇజ్రాయెల్ దాడుల్లో 7,943 ఇండ్లు, 1,617 వాణిజ్య సముదాయాలు ధ్వంసమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో అత్యవసర వైద్య సిబ్బంది మృతిచెందారని ఇరాన్ మీడియా వెల్లడించింది. 33 మంది గాయపడ్డారు. రెండు అంబులెన్సులు ధ్వంసం అయ్యాయి, ఇద్దరు అత్యవసర వైద్య సిబ్బంది మరణించారని వివరించారు. హ్యూమన్ రైట్స్ వాచ్, హెంగావ్, డబ్లూ హెచ్ వో లాంటి సంస్థలు ఆస్పత్రులు, వైద్య సిబ్బంది, పౌరుల భద్రతను కాపాడాలని పిలుపునిచ్చాయి.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

- మొదటి పేజి తరువాయి

కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు.

భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను

అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## రూ.294 కోట్లతో కృష్ణానది వెంట రిటైనింగ్ వాల్

-మొదటిపేజీ తరువాయి

కుడివైపు దిగువున ఈ రక్షణ గోడ నిర్మించనున్నారు. నదికి వరదొస్తే సీతానగరం, మహానాడు వాసులకు కంటి మీద కునుకు కరవయ్యేది. ఈ సమస్యకు పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మిస్తామని ఎన్నికల సమయంలో లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రాజెక్టు ఆయన చొరవతో సాకారమవ్వనుంది. 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని తట్టుకునేలా 'పైల్-రాఫ్ట్' సాంకేతికతతో రక్షణగోడను డిజైన్ చేశారు. ఇది పూర్తయితే సుందరయ్య నగర్, మహానాడు, సీతానగరం వంటి లోతట్టు ప్రాంతాల్లో నివసించే సుమారు 50 వేల మందికి వరద ముప్పు తప్పుతుంది.

## భూ సమస్యలన్నీ పరిష్కరిస్తా

-మొదటిపేజీ తరువాయి

హాజరై ప్రసంగించారు. వైకాపా హయాంలో మొత్తం 1.95 కోట్ల ఎకరాల భూములను 22ఏలో పెట్టారని గుర్తుచేశారు. వైకాపా వారికి చౌకగా భూములు అమ్మకపోతే వాటిని నిషేధిత జాబితాలో పెట్టేసేవారని గుర్తుచేశారు. 'మీ ఆస్తులు, భూములు కాపాడతానని ఎన్నికలప్పుడు మాటిచ్చా. దాని ప్రకారం అన్ని రకాల భూసమస్యలూ పరిష్కరించుకుంటూ వస్తున్నా. ఒక వ్యక్తి భూములను.. గతంలో మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇతరులకు ఇచ్చేశారంటే ఎంత దారుణమో అర్థం చేసుకోవచ్చు. వైకాపా దుర్మార్గాలను సరిదిద్దడానికి నాకు 20 నెలల సమయం పట్టింది. భవిష్యత్తులో భూసమస్యలు తలెత్తకుండా అన్ని రకాల చర్యలూ తీసుకుంటున్నాం. అత్యుత్తమ భద్రత ప్రమాణాలున్న పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తుండడంతో ఏ స్థాయిలో అక్రమాలు జరిగినా వెంటనే తెలుస్తుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ కూడా అరగంటలో పూర్తి చేసి, పంపిస్తారు' అని వివరించారు.

**వైకాపా హయాంలో ప్రతి నెలా రూ.100 కోట్ల అవినీతి**

గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలేనని, కల్తీ మద్యం కారణంగా 30 వేల మంది చనిపోయారని చంద్రబాబు చెప్పారు. 'అప్పట్లో ఎక్సైజ్ శాఖలో ప్రతి నెలా రూ.వంద కోట్ల అవినీతి చేశారు. ప్రజల జీవితాలతో, ఆరోగ్యంతో ఆడుకున్నారు. వైకాపా నాయకులు తిరుమల లడ్డూలో వినియోగించే నెయ్యిని కూడా కల్తీ చేశారు. లడ్డూ కల్తీ, భూదోపిడీ, మద్యం అవినీతి వంటి వాటిని ప్రక్షాళన చేస్తున్నాం. అందుకే మాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన నివేదికపైనా అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేస్తే నేను ఉపేక్షించను' అని చెప్పారు.

**ప్రతి ఎకరాకు నీరివ్వాలన్నదే నా సంకల్పం**

'రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నా. సీమలో హంద్రీనీవా, ఎస్సార్బీసీ, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులను ఎన్టీఆర్ మొదలుపెడితే వాటిని పూర్తిచేసే అదృష్టం నాకు దక్కింది. రాయలసీమను ప్రపంచ హార్టికల్చర్ హబ్గా మారుస్తా. ఇందుకోసం ప్రస్తుత సంవత్సరం రూ.30 వేల కోట్లు వినియోగిస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

**రూ.4,600 కోట్ల విద్యుత్తు భారాన్ని తగ్గించాను**

గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా విద్యుత్తు వినియోగదారులపై ట్రూఅప్ ఛార్జీలు రూ.4,600 కోట్లు విధించాల్సిన పరిస్థితి తలెత్తిందని సీఎం గుర్తుచేశారు. అయినప్పటికీ ఒక్క రూపాయి కూడా విద్యుత్తు ఛార్జీలు పెంచవద్దని, ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించిందన్నారు. తాను అధికారంలో ఉన్న ఐదేళ్లూ విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని తేల్చిచెప్పారు. ఛార్జీలు తగ్గించేందుకు ఉన్న అవకాశాల్ని పరిశీలిస్తున్నట్లు వివరించారు. అనంతరం కొత్తబురుజు గ్రామస్థులకు ప్రభుత్వ రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్రెడ్డి, నంద్యాల జిల్లా తెదేపా పార్లమెంటు అధ్యక్షురాలు గౌరు చరిత, ఎమ్మెల్యేలు కోట్ల జయసూర్యప్రకాశ్రెడ్డి, బుడ్డా రాజశేఖర్రెడ్డి, గిత్తా జయసూర్య, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు..ఈడీ దర్యాప్తు షురూ

-మొదటిపేజీ తరువాయి

అవకాశం కల్పించడంపై ఈడీ ప్రశ్నించినట్లు తెలిసింది.ఆ ముడుపుల సొమ్ములు షెల్ కంపెనీల్లోకి మళ్లించి.. అక్కడి నుంచి నిందితుల ఖాతాల్లోకి వచ్చేటట్లు కుట్రపూరితంగా వ్యవహరించారన్న సమాచారంపైనా ఆరా తీసింది. అప్పటిదాకా ఉన్న పాపులర్ బ్రాండ్లను పక్కనపెట్టి.. కొత్త బ్రాండ్లను తీసుకురావడానికి గల కారణం ఏంటన్న దానిపై నిందితుల నుంచి ఈడీ సమాచారం రాబట్టే ప్రయత్నం చేసింది. బ్యాంక్ స్టేట్మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో తదుపరి విచారణకు రావాలని ఈడీ నిర్దేశించింది. ఇక మద్యం కుంభకోణంలో కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యకు చెందిన రూ.441.61 కోట్లకు పైగా ఆస్తుల్ని ఈడీ ఇప్పటికే అటాచ్ చేసింది.

# ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

- మహిళల పక్షపాతి సీఎం చంద్రబాబు.
- ప్రతి ఇంటి నుంచి ఓ మహిళా పారిశ్రామిక వేత్త.
- అంగన్వాడీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం మంత్రి సవిత భరోసా.
- మడకశిరలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**మడకశిర, పెన్ సత్తా, మార్చి 09**: ఆడ పిల్లలు ఈడ పిల్లలు కాదు, ఆడ పిల్లలని తల్లిదండ్రులు భావించొద్దు. ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు, ఇంటిని, సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళలే కీలకం. అందుకే, సీఎం చంద్రబాబు నాయుడు అన్నింటా మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నారు అని సవిత తెలిపారు. అంగన్ వాడీల ఉద్యోగుల సమస్యల పై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో, మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. టీడీపీ ప్రభుత్వాలు ఆది నుంచి మహిళా అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం కల్పించారని, మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేసి మహిళ విద్యకు ప్రాముఖ్యతనిచ్చారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు...మహిళలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. దీపం 1, దీపం 2, దీపం 3 పథకాలకు రూపకల్పన చేసిన ఘనత సీఎం చంద్రబాబు దేనన్నారు. మహిళల పేరు మీద పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు కూడా సీఎం చంద్రబాబే ముందుగా చేపట్టారన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు రూపకల్పన చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబు దేనని, మహిళా పక్షపాతి ఆయనని మంత్రి సవిత కొనియాడారు.

అంగన్వాడీలకు భరోసా...

అంగన్వాడీ సిబ్బంది దేవతామూర్తులని మంత్రి సవిత కొనియాడారు. తల్లి, అత్తలకంటే ఉత్తమంగా గర్భిణులకు, బాలింతలకు సేవ చేస్తున్నారని అభినందించారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యల పై సీఎం చంద్రబాబుకు స్పష్ట మైన అవగాహన ఉందన్నారు. వారి కోర్కెల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సమస్యలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు పరిష్కరిస్తూ వస్తున్నారని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. కుప్పం కంటే మడకశిరకు చంద్రబాబు ప్రాధాన్యం.

సీఎం చంద్రబాబు నాయుడుకు తన సొంత నియోజక వర్గం కుప్పం కంటే మడకశిర నియోజకవర్గమంటే ఎక్కువ మక్కువని మంత్రి సవిత తెలిపారు. అందుకే, మరకశిర అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇండియన్ డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమతో రెండు వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మడకశిరను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేశారన్నారు. మడకశిరకు రూ.254 కోట్లతో సాగునీరు అందించనున్నామన్నారు. అనంతరం పలువురు మహిళా ఉద్యోగులను మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సత్కరించారు. అంతకు ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రూ. 7.26 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం.



**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 09:** 93 వ వార్డులో, మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం పెందుర్తి జోన్ 93 వ వార్డు పరిధి లోని పలు ప్రాంతాలలో సుమారు రూ. 7.26 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా లతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నగరాభివృద్ధి కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. పెందుర్తి జోన్ 93 వ వార్డు పరిధి లోని పాత గోశాల, సమతా కాలనీ, ఈస్ట్ పాయింట్ కాలనీ, గణేష్ కాలనీ, శ్రీనివాస్ నగర్, భరత్ నగర్, ప్రహ్లాదపురం, సాయి మాధవ్ నగర్ తదితర ప్రాంతాలలో సుమారు రూ.726.12 లక్షల జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, గ్రీన్ బెల్ట్ ఏరియాలో ఎమ్మెస్ గ్రిల్స్, రిటనింగ్ వాల్స్, లైబ్రరీ, పించిని దారుల కొరకు బిల్డింగ్ నిర్మాణాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఆర్ సి సి (ఎస్ డబ్ల్యూ ) డ్రైన్, తారు రోడ్ నిర్మాణం, జిమ్ సామగ్రి, పిల్లల ఆట వస్తువులు, ప్రహ్లాదపురంలోని చెరువుకు చైన్ లింక్ మెస్ ఏర్పాటు చేసేందుకు, పరేలు గ్రౌండ్ లోని బర్నింగ్ షెడ్ నిర్మాణం, కళ్యాణ్ మండపం మొదటి అంతస్తు నిర్మాణం, మరో కళ్యాణ మండపానికి విద్యుత్ అలంకరణ, పెయింటింగ్, మరమ్మత్తులు మొదలైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేసామన్నారు. నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని పెందుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులను సమదృష్టితో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పెందుర్తి నియోజవర్గం పరిధి లోని 93 వ వార్డులో సుమారు 7. 26 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవా లు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హెచ్. శంకర్రావు, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ద్రోహి జగన్, మంత్రి సవిత





- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్.
- వైసీపీ హయాంలో మహిళల పట్ల ఎన్నో దాష్టీకాలు.
- నిండు సభలో తల్లిలాంటి భువనేశ్వరిని దూషించారు.
- తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తివి నువ్వు.
- చంద్రబాబును విమర్శించే అర్హత నీకు లేదు.
- వైసీపీ ప్రభుత్వం బస్సు ఛార్జీలు పెంచి భారం పెంచింది.
- మేము మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించి వెన్నుదన్నుగా నిలిచాం.
- ఆ 5 ఏళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా నిర్మించలేదు.
- ఆ ప్రాంత చెరువుల్లో నీటిని కూడా నింపలేని జగన్ ప్రభుత్వం.
- రాయలసీమను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం చంద్రబాబు మంత్రి సవిత.

**పెనుకొండ, పెన్ సత్తా, మార్చి 09**: కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలతో పాటు స్థానికంగా పరిశ్రమల ఏర్పాటుతో కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఆ తల్లుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాష్టం లోని మహిళలను సీఎం చంద్రబాబు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు. అయిదేళ్లలో జగన్ బస్సు ఛార్జీలు పెంచితే, మేం ఫ్రీ బస్ సౌకర్యం కల్పించి మహిళలకు అండగా నిలిచాం, సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి ఆయనను విమర్శంచే అర్హతే నీకు లేదు, నువ్వు మహిళా ద్రోహివి అని జగన్ పై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అని విరుచుకు పడ్డారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించని వ్యక్తి రాష్ట్రంలో ఇతర మహిళలను ఉద్ధరిస్తారని ఎవరూ భావించడలేదని జగన్ నుద్దేశించి విమర్శించారు. పెనుకొండ లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీర అంబేద్కర్, అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబే నని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంచాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. దీపం పథకం ద్వారా ఏడాదికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో, ఎంఎస్ఎంఈ పార్కుల్లో అవకాశమిస్తున్నారని అన్నారు.

తల్లిని, చెల్లిని గౌరవించని జగన్, సీఎం చంద్రబాబును వుద్దేశించి జగన్ విమర్శించడం పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దేవాలయం లాంటి శాసనసభలో తల్లిలాంటి భువనేశ్వరిని జగన్, ఆయన బ్యాచ్ అవమానించిందన్నారు. సొంత చెల్లికి, తల్లికి కూడా న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మండి పడ్డారు. బాబాయ్ కూతురైన మరో చెల్లి న్యాయం చేయాలని అడిగినా పట్టించు కోకుండా కోర్టులు చుట్టూ తిప్పుతున్న ప్రబుద్ధుడు అని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాడేపల్లి, పులివెందులలో మహిళల పై జరిగిన అత్యాచారాలను, దారుణాలను ప్రజలంతా చూశారన్నారు. రాజధాని అమరావతి ప్రాంత మహిళల పట్ల జగన్ ఏవిధంగా ప్రవర్తించాడో ఎవరూ మరిచిపోలేదన్నారు. ప్రశ్నించిన మహిళల పై కేసులు పెట్టి వేధించిన చరిత్ర ఆయనదన్నారు. ఆయన హయాంలో జరిగిన విధ్వంసం, ఘోరాల పై ఆనాడే గవర్నర్ కు ఒక పుస్తక రూపంలో అందజేశామని గుర్తు చేశారు. అయిదేళ్లలో బస్సు ఛార్జీలు పెంచి ప్రజల పై జగన్ భారం పెంచితే, తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి వెన్నదున్నుగా నిలిచిందన్నారు. జగన్ మహిళా ద్రోహి అని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. ఆ హక్కు జగన్ కు లేదు...అయిదేళ్ల పాలనలో దోచు కోవడం, దాచు కోవడమే లక్ష్యంగా జగన్, ఆయన బ్యాచ్ కాలం గడిపిందని మంత్రి సవిత మండి పడ్డారు. రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే హక్కు జగన్ కు లేదని స్పష్టంచేశారు. అయిదేళ్లలో రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కట్టారా, చెరువులను నీటితో నింపారా..? అని ప్రశ్నించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబు దేనన్నారు. రాయలసీమను హార్టీ కల్చర్ హబ్, పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండడంతో ఉపాధి కోసం వలసలు పోకుండా, తమ కళ్లెదుటే బిడ్డలు ఉద్యోగాలు చేసుకోవడ చూసి, రాయలసీమ ప్రాంత తల్లులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని, డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండి పడ్డారు. వైసీపీని ప్రజలెప్పుడో డైవర్షన్ చేశారని, వారి మాటలను ఎవరూ పట్టించు కోవడం లేదని మంత్రి సవిత తెలిపారు.

## సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ



**గన్నవరం, పెన్ సత్తా, మార్చి 09:** జాతిపిత మహాత్మా గాంధీ నివసించిన సబర్మతి ఆశ్రమాన్ని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోమవారం సందర్శించారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ పట్టణానికి సమీపంలో సబర్మతి నది ఒడ్డున 1917 వ సంవత్సరం మహాత్మా గాంధీ ఈ ఆశ్రమాన్ని నిర్మించారు. అప్పటి నుంచి 1930 సంవత్సరం వరకు గాంధీ ఇదే ఆశ్రమంలో నివసించారు. భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన దండయాత్ర ను 1930 మార్చ్ 12 వ తేదీ ఇక్కడి నుంచే గాంధీ ప్రారంభించారు. సోమవారం ఆశ్రమాన్ని సందర్శించిన యార్లగడ్డ ఆశ్రమం మొత్తం కలియ తిరిగి ఆశ్రమ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమం లోని నేలకు నమస్కరించి గాంధీ వినియోగించిన వస్తువులను చూస్తూ ఆయన స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రపంచం లోనే ఎంతో ప్రాముఖ్యత కలిగిన చారిత్రాత్మక పవిత్ర స్థలాన్ని సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చిందని ఈ సందర్భంగా యార్లగడ్డ పేర్కొన్నారు. ఆ మహనీయుడు నడయాడిన పవిత్ర భూమిలో కొద్ది సమయం గడపటం ఉత్సాహాన్నిచ్చిందన్నారు. జాతిపిత గాంధీ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత అంకితభావంతో పని చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం రాత్రి జరిగిన టి 20 ప్రపంచ కప్ ఫైనల్ పోటీని స్టేడియంలో ఉండి ప్రత్యక్షంగా తిలకించిన ఆయన భారత జట్టు తిరుగులేని ఆదిపత్యాన్ని ప్రదర్శించి ఘన విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్టేడియం లోని దాదాపు 1.32 లక్షల మంది క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య ఉండి మ్యాచ్ తిలకించడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటనగా పేర్కొన్నారు. ఇంతటి భారీ జనసమూహం మధ్య తాను ఎప్పుడు క్రికెట్ మ్యాచ్ చూడలేదని, ఇంత జన సమూహం ఉన్న బహిరంగ సభలలోనూ తాను ఇప్పటి వరకు పాల్గొనలేదని తెలిపారు. భారత జట్టు విజయాన్ని దగ్గరుండి చూడటం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. స్టేడియంలో ఉన్న జన సమూహం కన్నా ఎక్కువమంది (1.35లక్షలు ) గన్నవరం నియోజకవర్గం లో తనకు ఓట్లు వేసి శాసనసభకు పంపించారని వారందరి సమస్యలు తీర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా ముందంజలో నిలపాలన్న ఆకాంక్ష కలిగిందన్నారు.

## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ.

విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్.



**ధర్మవరం, పెన్ సత్తా, మార్చి 09:** ప్రభుత్వ ఆసుపత్రిని విజయవాడ హెల్త్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపి రిజిస్ట్రేషన్ విభాగం, పలు వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, సదుపాయాల పై పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, రోగుల సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షల వరకు నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆస్పత్రిలో చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు, అవసర మైన ఎమర్జెన్సీ మెడిసిన్స్ కొనుగోలు చేయడానికి ఈ నిధులను ఉపయోగించు కోవచ్చని చెప్పారు. ఆసుపత్రి కమిటీ సభ్యుల ఆమోదంతో ఈ నిధులను వినియోగించవచ్చని వివరించారు. అలాగే ఆసుపత్రిలో అన్ని విధాల స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా ఎక్కువ మంది పేషెంట్లు ప్రభుత్వ ఆసుపత్రికి రావడానికి పాత్రికేయులు కూడా సహకరించాలని కోరారు.

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎవరైనా రోగులను ఇబ్బంది పెట్టినట్లు తమ దృష్టికి వస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇది హెల్త్ మినిస్టర్ సత్య కుమార్ నియోజకవర్గం కావడంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నామని తెలిపారు.

## రాచపల్లి పారిశ్రామిక కారిడార్ కు జాతీయ రహదారితో అనుసంధానం.



**మాకవరపాలెం, పెన్ సత్తా, మార్చి 09:** నర్సీపట్నం నియోజకవర్గం, మాకవరపాలెం మండలం, రాచపల్లి గ్రామం నందు ఏర్పాటు చేయుచున్న పారిశ్రామిక కారిడార్ ను జాతీయ రహదారి నుండి అనుసంధానం చేయుటకు సంబంధించిన ప్రతిపాదనలు, మాస్టర్ ప్లాన్ పరిశీలన నిమిత్తం, సోమవారం రాష్ట్ర ప్రభుత్వ భూగర్భ గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడ్డు రోడ్డు ఆర్డీఓ వి వి రమణ, ఎ పి ఐ ఐ సి జోనల్ మేనేజర్ నరసింహ రావు, తహసీల్దార్ ముజిబ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి వర్గాలకు మేలు.

- చేతికి ఎముక లేకుండా సహాయనిధి అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు.
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు.



**కొత్తపేట, పెన్ సత్తా, మార్చి 09:**
ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతికి ఎముక లేకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగా సోమవారం రూ. 51,32,571లు అందించడం జరిగిందన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఎక్కడా లోటు లేకుండా సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు ఇచ్చిన వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఎప్పటి కప్పుడు చెక్కులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్తపేట నియోజకవర్గ పరిధిలో ఎవరి కైనా సీఎం రిలీఫ్ ఫండ్ అవసర మైతే ఆసుపత్రిలో బిల్లులు తమకు అందిస్తే సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎవ్వరికీ దొరికేది కాదని, వారికి కావలసిన కొద్దిమందికే పరిమితమయ్యేదని ఆయన విమర్శించారు. నేడు వారు వీరు అని లేకుండా అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఇంతటి బృహత్తర మైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు సర్వదా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 24 మందికి రూ. 22,49,532లు, రావులపాలెం మండలానికి చెందిన 20మందికి రూ. 12,07,081లు, కొత్తపేట మండలానికి చెందిన 17మందికి రూ. 9,86,235లు, ఆలమూరు మండలానికి చెందిన 12మందికి రూ. 6,89,723లు, మొత్తం 66 రీయంబర్స్మెంట్,7 ఎల్వోసీలు కలిపి రూ. 51,32,571ల విలువైన చెక్కులను అందజేశారు.

# సీఎం చంద్రబాబు పేదల పక్షపాతి.

- ఆపదలో ఉన్నవారికి చేదోడుగా నిలబడడమే లక్ష్యం.
- సీఎంఆర్ఎఫ్ నిధులతో చంద్రబాబు ఎంతో మందిని కాపాడుతున్నారు.
- రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు.



**అచ్చుతాపురం, పెన్ సత్తా, మార్చి 09:** రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు
ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులు కష్టాలలో వున్న ప్రజలను ఆదుకోవడంలో కూటమి యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు. అచ్చుతాపురం మండలం, దుప్పుతూరు గ్రామ పరిధి లోని రెడ్డి నవీన్ కు 4,00,000 రూపాయలు, ప్రగడ లక్ష్మి కు 20,000, ప్రగడ సోమరాజుకు 45,800 రూపాయలు ,మొత్తం 3 ముగ్గురికి 4,65,000 వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు ప్రగడ నాగేశ్వరరావు అందచేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ మెరుగైన వైద్య అవసరాలకు పేదరికం అడ్డు కాకూడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిఎంఆర్ఎఫ్ నిధుల ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకుంటున్నారన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అన్నారు. అనారోగ్య బారిన పడి ఆర్థికంగా చితికి పోయి కష్టాలలో వున్న కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దుప్పుతూరు పిఎసిఎస్ చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ, గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వర రావు, ప్రగడ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కునిశెట్టి రమణ, జనసేన నాయకులు దేశంశెట్టి వెంకట్, దేశంశెట్టి త్రినాథ్, ప్రగడ చిన నాగేశ్వరావు, సీనియర్ నాయకులు దేశంశెట్టి యల్లయ్య నాయుడు, దేశంశెట్టి కాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 09:**
దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ జబ్బర్ తోట యుపిహెచ్సి లో నిర్వహించిన హెచ్పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జబ్బర్ తోట సూపరింటెండెంట్ యుపిహెచ్సి వైద్యుల ఆధ్వర్యంలో ప్రారంభించి, వ్యాక్సిన్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణకు హెచ్పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ వంటి తీవ్ర మైన వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. 14 సంవత్సరాలు ఉన్న బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం అత్యంత ప్రయోజనకరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కార్యక్రమాలను చేపడుతోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ అమూల్య, డాక్టర్ బాలాజీ, డాక్టర్ సింధు, డాక్టర్ సందేశ్, సూపర్వైజర్ సూరిబాబు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం తో పాటు స్థానిక 37 వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు రవి, కూటమి నేతలు చిన్న, లక్ష్మణరావు, తాతారావు, సురేష్, పెద్దయ్య టిడిపి సీనియర్ నాయకులు అక్కిరెడ్డి జగదీష్ పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరి రక్షణ, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే ధ్యేయం.

అక్రమ ఆయుధాల వినియోగం పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరిక.



**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:** అనకాపల్లి జిల్లాలో శాంతి భద్రతల పరి రక్షణ, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమంగా ఆయుధాలను కలిగి ఉన్నా, రవాణా చేసినా, లేదా తయారు చేసినా వారి పై ఉక్కుపాదం మోపుతామని ఆయన హెచ్చరించారు. ఆయుధాల చట్టం (అర్మ్స్ యాక్ట్) ప్రకారం, ప్రభుత్వ నిబంధనలకు లో బడి తగిన విచారణ తర్వాత మాత్రమే తుపాకులకు లైసెన్స్ జారీ చేయడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా ఆయుధాలను కలిగి ఉండటం తీవ్ర మైన నేరం అన్నారు.
కొంత మంది వేటగాళ్లు జీవనోపాధి పేరుతో నాటు తుపాకులను వాడుతుంటారు. అనుమతి లేని ఏ ఆయుధ మైనా చట్టరిత్యా నేరమే అన్నారు. జీవనోపాధి అనే సాకుతో అక్రమ ఆయుధాలను కలిగి ఉంటే చట్టపర మైన చర్యల నుండి మినహాయింపు ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు. లైసెన్స్ పొందిన ఆయుధాల పట్ల కూడా యజమానులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. లైసెన్స్ ఉన్న ఆయుధాలను ఇతరులకు ఇవ్వడం, గాలిలో కాల్పులు జరపడం లేదా భద్రతలో నిర్లక్ష్యం వహించడం వంటివి చేస్తే సదరు వ్యక్తుల లైసెన్స్లను రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాము. జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా నాటు తుపాకుల తయారీ లేదా రవాణా జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ ఆయుధాల వల్ల అమాయకుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రజల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడబోము. చట్ట విరుద్ధంగా ఆయుధాలను కలిగి ఉన్న వారు వెంటనే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి, లేనిపక్షంలో కఠిన మైన చర్యలు తప్పవు. అక్రమ ఆయుధాల గురించి సమాచారం ఉన్నవారు డైల్ 100/112 లేదా స్థానిక పోలీస్ స్టేషన్కు ఫోన్ ద్వారా సమాచారం అందించవచ్చు. ?సమాచారం అందించిన వారి పేర్లు, వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయి. యువత ఇటు వంటి అక్రమ ఆయుధాల సంస్కృతికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల కదలికల పై నిఘా ఉంచాలని తుహిన్ సిన్హా కోరడ మైనది.

# పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి




- సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి.
- పశుపక్ష్యాదులు కోసం నీరు ఏర్పాటు చేయ్యాలి.

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:**డాక్టర్ శశిప్రభ, సిఇఒ, సిఫా ట్రస్ట్
పిచ్చుకల కోసం ధాన్యపు కంకులు కుచ్చులు కట్టండి అని సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా, కోటవురట్ల లోని తమ కార్యాలయంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ప్రతినిధి జె. రాజేశ్వరి తో శిక్షణ ఇప్పించ్చి, అనంతరం నిర్వహించిన సమావేసంలో ఆమె మాట్లాడారు. పచ్చదనం పెంపొందించేందుకు 2006 నుండి 10 వేల మందికి హరిత రాయబారులు (గ్రీన్ అంబాసిడర్స్) లకు శిక్షణ ఇచ్చిన తమ సంస్థ నిరంతరం పర్యావరణ, జీవావరణ పరి రక్షణ కోసం కృషి చేస్తుంది అన్నారు. ధాన్యం కంకులు కుచ్చులు తోరణాలు తయారీ విధానం మీద ప్రతీ సంవత్సరం శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అన్నారు. తమ రైతులు, ఆదివాసీలు తమ జీవనంలో భాగంగా పశు పక్ష్యాదులకు నీరు ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ విధంగా ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశినీ కాపాడు కోవాలని కోరారు. ధాన్యం కంకుల కుచ్చులు చెట్ల కు పురుకూసతో కట్టి వేలాడ తీయడం, నీటి పాత్రలు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరికీ ఆనందంగా ఆనందం కల్పించె అంశం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు.
ఈ కార్యక్రమంలో సిబ్బంది లోవకుమారి, రాజ్యలక్ష్మి, రామలక్ష్మి, సిందిరి కుమారి, మణి కాంతేశ్వరి, స్వప్న, నర్సింగ్, మూర్తి, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం





**పరవాడ, పెన్ సత్తా, మార్చి 09**: మండలం లోని, ముత్యాలమ్మపాలెం, నాయుడు పాలెం, వాడ చీపురుపల్లి గ్రామ పంచాయితీలు పరిధిలో గల 14 గ్రామాల ఆరాధ్య దేవతగా పేరుగాంచిన, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం. నేడు మంగళవారం నాడు అంగ రంగ వైభవంగా కనుల పండుగగా ఘనంగా అమ్మవారి జాతర నిర్వహించనున్నట్లు ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు తెలిపారు. మంగళవారం వేకువజాము నుంచి భక్తులు పసుపు,కుంకుమ, చీర సారె సమర్పిస్తూ అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు అమ్మవారి జాతరలో భాగంగా కోలాటం నృత్యాలు, తీన్మార్ డప్పుల నడుమ అమ్మవారి ఘటాలను గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగింపు నిర్వహించి,రాత్రి 9.00 గంటలకు అమ్మవారి ఆలయం లోకి తోడుకువెళ్తారని తెలిపారు. అమ్మవారి జాతర సందర్భంగా గ్రామమంతా భారీ విద్యుత్ కాంతులతో లైటింగ్ సెట్టింగులు, కోలాటం నృత్యాలు,గ్రామ వీధుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ బేబీ డాన్స్, ఆర్కెస్ట్రా జానపద సాంఘిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా నలుమూలలా నుండి భక్తులు గ్రామ ప్రజలు అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి కృప ను పొందాలని కూండ్రపు కృష్ణం నాయుడు కోరారు.

# కేజీహెచ్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

- రూ. 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.
- కేజీహెచ్ కు పెరుగుతున్న రోగుల సంఖ్య.
- కేజీహెచ్ లో అప్కాస్ సిబ్బందికి 10 నెలలు లేవు..
- అరకొర సిబ్బందితో వైద్యం, వైద్యుల పై పెరుగుతున్న ఒత్తిడి.
- కలెక్టర్ కి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి.



**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 09:**కేజీహెచ్ లో వైద్యం పొందుతూ మృతి చెందిన బాలుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఇది ప్రభుత్వ హత్యగా ఆయన అభివర్ణించారు. ఇటీవల కేజీహెచ్ లో ఇటువంటి ఘటనలు వరుసగా జరుగుతున్నాయని తిరిగి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని అన్నారు.
చాలావరకు ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ఎక్కువ మంది ప్రజలు కేజీహెచ్ ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. దీంతో ఈ ఆస్పత్రికి వచ్చే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది అన్నారు.
అయితే కేజీహెచ్ లో సరిపడా వైద్య సిబ్బంది లేకపోవడంతో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. అక్కడ పనిచేస్తున్న పరిమిత సిబ్బంది ఎక్కువగా వస్తున్న రోగులకు మంచి చికిత్స అందిస్తూ తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని చెప్పారు. కే జి హెచ్ కు వస్తున్న రోగుల డిమాండ్ మేరకు ఎక్కువ సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ అటువంటి పరిస్థితి లేదని వాపోయారు. ఈ కారణంగా ఇక్కడ వైద్యులు ఎక్కువ సమయం కేటాయిస్తూ పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరేళ్ల వానపల్లి అక్షయ కుమార్ చికిత్స పొందుతూ ఇక్కడ మృతి చెందడం చాలా విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ బాలుడికి ఆపరేషన్ జరిగిన రోజునే కేజీహెచ్ లో 13 సర్జరీలు జరిగాయని చెప్పారు.
కానీ దురదృష్టవశాత్తు ఆ బాలుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు.
ఆ బాలుడు తండ్రి వాచ్మెన్ గా పనిచేస్తున్నాడని చాలా దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉందని తెలిపారు.
ప్రభుత్వం మానవత్వంతో స్పందించి ఆ బాలుడు కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు.
ఆ కుటుంబానికి తక్షణమే 20 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే
కేజీహెచ్లో రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ అవసర మైన పోస్టుల భర్తీ చేయకపోవడంతో వైద్యులపై పని ఒత్తిడి అధికంగా ఉందన్నారు. మానవతా దృక్పథంతో వైద్యులు పనిచేస్తున్నప్పటికీ మ్యాన్ పవర్ లేకపోవడంతో తప్పిదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అలాగే వైద్య పని ఒత్తిడి తగ్గించేలా సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 41 వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, రొంగలి జగన్నాథం, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 42 వ వార్డు అధ్యక్షుడు బీశెట్టి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకిత భావంతో పనిచేయాలి

- **అర్జీలు పునరావృతం కాని విధంగా అధికారులు పరిష్కరించాలి.**
- **అర్జీలు పునరావృతం అయితే అధికారులదే బాధ్యత.**
- **భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి.**
- **జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్.**

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ లో వచ్చిన అర్జీలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్య మైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు, జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు వినతుల స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, కావున పి జి ఆర్ ఎస్ కు విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.





సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యల పై 131 అర్జీలు అందగా, రెవెన్యూ క్లినిక్ కు 159 వినతులు అందాయి. మొత్తంగా 290 అర్జీలు అందాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లలో పాల్గొన్నారు.

# బూడి ని కలిసిన అదీప్ రాజ్, పయిల శ్రీనివాసరావు.



**మాడుగుల, పెన్ సత్తా, మార్చి 09:** నియోజకవర్గం లోని తారువ గ్రామంలో నూతనంగా శ్రీకాకుళం, మన్యం జిల్లాల వై.సి.పి రీజనల్ కో ఆర్డినటర్ గా నియమితు లైన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్శాలువ తో సత్కరించి అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాసరావు.

సోమవారం ఈ కార్యక్రమంలో సబ్బవరం ఎంపీపీ బొకం సూర్యకుమారి రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మాజీ ఎంపీపీ ముత్యాల నాయుడు, వార్డు అధ్యక్షుడు మేంటి మహేష్, రాపర్తి మాధవ రావు, అంతకపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, వై.సి.పి నాయకులు కోటాన రాము, కావలి వాసు, పెందుర్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవి సాంబ మూర్తి, మాజీ వైస్ చైర్మన్ పయిల అప్పల నాయుడు, వేపడ శ్రీను, సురేష్ రాజ్, జతిన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# రావు గోపాలరావు కళా కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు.

- **అభివృద్ధి పనులు ఆలస్యం పై విఎంఆర్డిఏ అధికారుల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి.**
- **కూటమి ప్రభుత్వ హయాంలో దాడి అభ్యర్థన మేరకు**

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:** పట్టణంలో గల రావు గోపాలరావు కళా కేంద్రములో జరుగుతున్న అభివృద్ధి పనులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దాడి రత్నాకర్ మాట్లాడుతూ మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు హయాంలో అనకాపల్లి పాత బస్టాండ్ ను అనకాపల్లి పుర ప్రజలు ఉపయోగించుకునే విధంగా రావు గోపాలరావు పేరు మీద కళా కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కళాకేంద్రంలో సుమారు 1,500 మంది కూర్చునే విధంగా అత్యాధునిక వేదికతో పెద్ద ఎత్తున నాటకాలు గాని, సాంస్కృతిక కార్యక్రమాలు గాని, వివాహాది శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా 2000 సంవత్సరంలో నిర్మించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదు సంవత్సరాల పాటు నిర్లక్ష్యం వహించి పూర్తిగా నిర్వీర్యం చేసి వాడు కోవడానికి వీలు లేకుండా చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అయిన తర్వాత దాడి వీరభద్ర రావు వి ఎం ఆర్ డి ఏ అధికారులతో మాట్లాడి కళా కేంద్రం అభివృద్ధి పనులకు ప్రతిపాదనలను తయారు చేసి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరారు. దాడి కోరితే వీఎమ్ఆర్డిఏ కమిషనర్, చైర్మన్ ప్రణవ గోపాల్ సుమారు 74 లక్షల అంచనా వ్యయంతో గ్యాలరీ యొక్క అభివృద్ధి పనులు, ఆధునీకరణ పనులకు, మరొక 74 లక్షల రూపాయలతో



స్టేజ్ వెనుక భాగంలో వివాహాది శుభకార్యాలు జరిగినప్పుడు వధూవరులు ఉండడానికి ఒక ఆధునిక వసతులతో విడిది రూములతో కూడిన భవంతిని నిర్మించడానికి ఉపయోగిస్తారు. అంతే కాకుండా ముందు భాగంలో వాణిజ్యపరంగా ఉపయోగించుకునే విధంగా నూతన షాపులను నిర్మించి నిరంతర ఆదాయం ఉండే విధంగా 67 లక్షల రూపాయల నిధులను ఏర్పాటు చేసి, గ్యాలరీ కింద ఇండోర్ డైనింగ్ హాల్, మినీ ఫంక్షన్ హాల్ లో పూర్తి ఏసి సౌకర్యంతో 150 మందికి సరిపడే విధంగా 29 లక్షల రూపాయలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఈ మొత్తం నిర్మాణం వ్యయం రెండు కోట్ల 44 లక్షల రూపాయలు తో విఎంఆర్డిఏ నిధులతో కళా కేంద్రంకు పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. కానీ సుమారు 8 నుండి 10 నెలల క్రితమే నిధులు మంజూరైనప్పటికీ పనులు వేగంగా జరగడం లేదని, నెల రోజులకు కిందట కొత్త విఎంఆర్డిఏ కమిషనర్ వచ్చిన తర్వాత స్వయంగా కలిసి పనులు వేగవంతం చేయాలని కోరడం జరిగిందన్నారు. దీనికి కారణం పూర్తిగా అధికారులు నిర్లక్ష్యమేనని భవాని ప్రసాద్, శంకర్ రావు పనులు జరుగుతున్న సమయంలో వర్క్ ఇన్స్పెక్టర్ గాని, సూపర్వైజర్ గానీ ఏర్పాటు చేయలేదని, క్వాలిటీ విషయంలో బాధ్యతారాహిత్యం కనబడుతున్నదని ధ్వజమెత్తారు. కనీసం ఏ.ఈ, డి.ఇ లు కనీసం పనులను పర్యవేక్షించడం లేదని అన్నారు. వీరి పై స్వయంగా ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు. కళా కేంద్రం పునః ప్రారంభం ఉగాదికి పెడదామని సంకల్పించినప్పటికీ పనులు నత్తనడకన సాగుతూ ఉండడం చేత అది సాధ్యం అయ్యేవిధంగా కనిపించడం లేదన్నారు. కాబట్టి అధికారులు ఇప్పటి కైనా పనులను వేగవంతం చేసి ఏప్రిల్ 1 వ తేదీ కల్లా పనులు అన్ని పూర్తి చేసి పూర్తి ఉపయోగం లోనికి తీసుకొని రాకపోతే స్వయంగా పనుల పర్యవేక్షణ బాధ్యతను తీసుకుంటామని హెచ్చరించారు. డి.ఈ, ఏ.ఈ ల పై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్ ని, చైర్మన్ ని కోరారు. వెంటనే రాగోపాలరావు కళా కేంద్రం ని ఉపయోగం లోకి తేవాలని వివాహాది శుభకార్యాలు జరుపుకునే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిలపరశెట్టి బాబి, మద్దాల కృష్ణ, దొడ్డి రమణ, కర్రీ అప్పాజీ, కోరుబిల్లి ఆరుద్ర, కోటిపల్లి శ్రీను, పెంటకోట కోదండ పని, రేభక ఇంద్ర కుమార్, కొణతాల పరదేశి నాయుడు, పలక కాసులు, గాజుల రాంబాబు, దాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 46 వినతులు.

**- ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి.**

**విశాఖపట్నం, పెన్ సత్తా, మార్చి 09:** విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం నిర్వహిస్తోంది. కార్యక్రమానికి విద్యుత్ సంబంధిత సమస్యలు 46 వచ్చినట్లు ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా విద్యుత్



సరఫరాకు సంబందించి లో-వోల్టేజ్, విద్యుత్ స్తంభాల మధ్య వైర్లు వేలాడుతుండడం, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, విద్యుత్ కనెక్షన్ మంజూరు, విద్యుత్ బిల్లులో పేరు మార్పు, రూఫ్ టాప్ సోలార్, విద్యుత్ స్తంభాల పై వాణిజ్య ప్రకటనల నంబర్లను ముద్రించడం, తదితర సమస్యల పై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, సీజీఎంలు వి.విజయలలిత, ఎల్.దైవప్రసాద్, జీఎం లు ఎం.ఝాన్సీ, వి.వి.ఎస్.ఎన్.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆర్ జె సి

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:** పట్టణం వెంకటేశ్వర స్వామి ని దర్శించు కోవడానికి విచ్చేసిన అన్నవరం దేవస్థానం ఈవో, రీజనల్ జాయింట్ కమిషనర్ వేంద్ర త్రినాథ్ ని, ఆలయ మర్యాదలతో దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, అర్చకులు స్వాగతం పలికి, బేడా మండపం ప్రదక్షిణ గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు పులకండం విజయబాబు, పులకండం రాజేష్, జనసేన నాయకుడు, దేవాలయం మాజీ చైర్మన్ శ్రీరామదాసు, గోవిందరావు పాల్గొన్నారు.



# సింహాచలంలో చందనోత్సవ ఏర్పాట్ల పై ముమ్మర కసరత్తు.

**ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలన.**

**సింహాచలం, పెన్ సత్తా, మార్చి 09:**సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో అత్యంత వైభవంగా ఏప్రిల్ 20 వ తేదీ జరిగే చందనోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, సోమవారం నాడు ఆలయ కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు నేతృత్వంలో దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు కొండ పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిర్వహించారు.



?ఈ పర్యటనలో దేవాదాయ శాఖ టెక్నికల్ అడ్వైజర్ సుబ్బారావు, దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ శేఖర్, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చలమలచెట్టి వెంకటరమణ, బండారు రాంబాబు, రామకృష్ణ, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

కొండ పై నుండి క్రిందికి వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, మెట్ల మార్గాన్ని మరింత విస్తరించాలని, అవసర మైన చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు.

భక్తుల వాహనాల రద్దీని నియంత్రించేందుకు ప్రతిపాదిత మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పనుల పురోగతిని, స్థల పరిశీలనను అధికారులు చేపట్టారు.

భక్తులకు ఎండ వేడి తెలియకుండా చలువ పందిళ్లు, తాగునీటి సౌకర్యం, క్యూ లైన్లలో ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన సాంకేతిక మార్పుల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రవిరాజు, తిరుపతి, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. చందనోత్సవానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు.

## కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నూతన కార్యాలయం ప్రారంభం.

**అనకాపల్లి, పెన్ సత్తా, మార్చి 09:**కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ (సిఆర్సి భారత్) ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో నూతన కార్యాలయం పూడి మడక రోడ్ లో సోమవారం ప్రారంభ మైంది.



వినియోగదారుల హక్కులను రక్షించడం, ప్రజలకు న్యాయ సహాయం అందించడం ఈ కార్యాలయ ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఆర్సి భారత్ జాతీయ అధ్యక్షులు డా. వికాస్ పాండే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.

డా. దొడ్డి చంద్రశేఖర్ ని అనకాపల్లి కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమించారు. ఈ కార్యాలయం ద్వారా అవసర మైన వారికి ఉచిత న్యాయ సహాయం, మార్గదర్శకత్వం ఎలాంటి కన్సల్టేషన్ ఫీజు లేకుండా అందించ బడుతుంది.

అనకాపల్లి జిల్లా నివాసితులు న్యాయ సహాయం లేదా వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం దొడ్డి చంద్రశేఖర్ ని సంప్రదించవచ్చు.

కార్యాలయం ప్రశాంతి నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వెనుక భాగంలో, అనకాపల్లిలో ఉంది. అలాగే 8297895556 నంబర్ కు కాల్ చేసి కూడా సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో జాతీయ స్టాండింగ్ కౌన్సిల్ సుకన్య ప్రియా, జాతీయ ప్రతినిధి కె. అవినాష్, రాష్ట్ర కార్యదర్శి విద్యాసాగర్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ శరత్ చంద్ర, రాష్ట్ర స్టాండింగ్ కౌన్సిలు దివ్య భారతి తదితరులు పాల్గొన్నారు.

ఈ నూతన కార్యాలయం ద్వారా అనకాపల్లి ప్రాంతంలో వినియోగదారుల హక్కులపై అవగాహన పెంపొందించడం మరియు న్యాయం అందుబాటు లోకి తీసుకురావడం లక్ష్యంగా ఉంది.

# పరవాడలో ఏపీఐఐసీ ఫేస్-2 విస్తరణ పై అభ్యంతరం చిన అక్కు నాయుడు

**పరవాడ, పెన్ సత్తా, మార్చి 09:** మండలం జెఎన్‌పీసీ ఫార్మా కాలుష్యంతో ఇప్పటికే అల్లాడుతున్న పరవాడ గ్రామ ప్రజల పై, తాజాగా ఏపీఐఐసీ ఫేస్-2 విస్తరణ అశనిపాతంలా మారిందని పరవాడ మండల తెలుగు యువత అధ్యక్షులు పయిల చిన అక్కు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ రెవెన్యూ ప్రైవేట్ భూములకు ఆనుకుని పరిశ్రమల ఏర్పాటు చేయడం దారుణమని ఆయన మండి పడ్డారు.





?నివాస ప్రాంతాలు, ప్రైవేట్ భూములకు కనీసం 250 మీటర్ల దూరం గ్రీన్ బెల్ట్ (చెట్ల పెంపకం) వదిలి, ఆ తర్వాత ఏపీఐఐసీ ఫేస్ టు ని అక్కడికి షిఫ్ట్ చేయాలని సూచించారు. ఫార్మా కంపెనీలతో పాటు ఎంఎస్ఎంఈ పరిశ్రమల వల్ల పెరిగే కాలుష్యం నుండి గ్రామాన్ని రక్షించాలని నిబంధనలకు విరుద్ధంగా జనవాసాలకు అతి సమీపంలో పరిశ్రమలు రావడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పందించి గ్రీన్ బెల్ట్ కేటాయించిన తర్వాతే పనులు చేపట్టాలని పత్రిక ప్రకటన ద్వారా చిన అక్కునాయుడు డిమాండ్ చేస్తున్నారు.

# భారత దేశంలో 308కి చేరిన అపర కుబేరులు



దేశంలో అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లుతుండగా, కుబేరుల సంఖ్య భారీగా పెరుగుతోంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2026 నివేదిక ప్రకారం.. భారత్ ఇప్పుడు 308 మంది బిలియనీర్లతో ప్రపంచంలోనే మూడవ స్థానంలో నిలిచింది. గడిచిన ఏడాదిలో భారత్‌లో 57 మంది కొత్త బిలియనీర్లు పుట్టుకొచ్చారు. మొత్తం 308 అపర కుబేరుల సగటు సంపద సుమారు రూ.36,570 కోట్లుగా నమోదయ్యింది. వీరందరి మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు చేరింది. ఇందులో 199 మంది సంపద పెరగ్గా, 109 మంది సంపదలో మార్పు లేకుండా ఉంది. భారతీయ బిలియనీర్లలో 7 శాతం మంది మహిళలు ఉన్నారు. ఇక హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా రూ.3.2 లక్షల కోట్లతో మూడో స్థానంలో నిలవడమే కాకుండా.. టాప్ 10 జాబితాలో ఉన్న ఏకైక మహిళగా గుర్తింపు పొందారు. రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ రూ.9.8 లక్షల కోట్ల సంపదతో ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్నారు. గౌతమ్ అదానీ రూ.7.5 లక్షల కోట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నారు. హెల్త్‌కేర్ రంగంలో అత్యధికంగా 53 మంది కొత్త బిలియనీర్లు నమోదయ్యారు. ఇంధన రంగంలో ఎనిమిదిమంది బిలియనీర్లు ఉన్నప్పటికీ, అత్యధికంగా రూ.18.3 ట్రిలియన్ల సంపదను ఈ రంగం కలిగి ఉంది. 95 మంది బిలియనీర్లతో ముంబయి భారత్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. హెల్త్‌కేర్, ఎనర్జీ వంటి కీలక రంగాలు ఈ అపర కుబేరులకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సామాన్యుడి పరిస్థితి మాత్రం దయనీయంగా మారుతోంది. బిలియనీర్ల సంపద 10 శాతం పెరిగినప్పటికీ.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సామాన్యుడి కొనుగోలు శక్తిని హరిస్తున్నాయి. ముఖ్యంగా హెల్త్‌కేర్, ఆటో విడిభాగాలు, ఎనర్జీ రంగాల్లో కొత్త కుబేరులు పుట్టుకొస్తున్న తరుణంలోనే అదే ఆరోగ్య సేవలు సామాన్యుడికి అత్యంత ఖరీదైనవిగా మారుతుండటం గమనార్హం. ముంబయి వంటి మెట్రో నగరాలు సంపదకు కేంద్రాలుగా మారుతుండగా, గ్రామీణ భారతం ఇప్పటికీ కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాటం చేస్తూనే ఉంది. బిలియనీర్ల సంఖ్య పెరగడం ముమ్మందు రాబోయే ఆర్థిక అసమానతలకు హెచ్చరికలా అనేది ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 308 మంది కుబేరులు ఉండటం కన్నా, కోట్లాది మంది పేదరికం నుండి బయటపడటమే నిజమైన అభివృద్ధి అని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మరోసారి పెరిగిన క్రూడ్ ఆయిల్ ధర





మిడిల్ ఈస్ట్ దేశాల్లో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయ ఇంధన మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కును దాటి 101.19 డాలర్లకు చేరుకుంది.ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద హెచ్చరిక అని ఆర్థిక రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత నాలుగేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరుకోవడం ఇదే మొదటిసారి. ముఖ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తీబా ఖమేనీ బాధ్యతలు చేపట్టడంతో ఇరాన్ ప్రయోజనాల కోసం ఆయన మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటారనే నేపథ్యంలో ఈ పెరుగుదల నమోదైనట్టు తెలుస్తోంది. అలాగే ప్రపంచ చమురు సరఫరాకు అత్యంత కీలకమైన హార్మూజ్ జలసంధి గుండా రవాణా నిలిచిపోతుందేమోనన్న భయం పెట్టుబడిదారులను వెంటాడుతోంది. చమురు ధరలు 100 డాలర్లు దాటడం వల్ల భారతదేశం వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. భారత్ తన చమురు అవసరాలలో దాదాపు 85% దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. ముడి చమురు ధరలు పెరిగితే దేశంలో పెట్రోల్, డీజిల్, ఒఖఉ ధరలు పెరగడమే కాకుండా, రవాణా ఖర్చులు ఖరీదై నిత్యావసర వస్తువుల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీసి సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుంది. రూపాయి విలువ పడిపోవడం, కరెంట్ అకౌంట్ డెఫిసిట్ పెరగడం వంటి ఆర్థిక సవాళ్లను దేశం ఎదుర్కోవాల్సి ఉంటుంది. యుద్ధం గనుక సుదీర్ఘ కాలం కొనసాగితే, చమురు ధరలు మరింత పెరిగి బ్యారెల్‌కు 120-130 డాలర్ల వరకు వెళ్లవచ్చని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గల్ఫ్ దేశాల నుండి చమురు ఉత్పత్తి తగ్గడం లేదా రవాణా మార్గాల్లో ఆటంకాలు కలగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ క్రైసిస్ ఏర్పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో భారత్ తన వ్యూహాత్మక చమురు నిల్వలను ఉపయోగించుకోవాల్సి రావచ్చు. అలాగే రష్యా వంటి ప్రత్యామ్నాయ దేశాల నుండి రాయితీపై చమురు పొందేందుకు దౌత్యపరమైన చర్చలు జరపాల్సి ఉంటుంది. రాబోయే రోజుల్లో మిడిల్ ఈస్ట్ పరిణామాలు ప్రపంచ మార్కెట్ల భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## భారీ నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్..

పశ్చిమాసియా యుద్ధం, క్రూడ్ ఆయిల్ ధరల పెరుగుదల ఎఫెక్ట్ దేశీయ స్టాక్ మార్కెట్లపై భారీగా పడింది. స్టాక్ మార్కెట్లు కుప్పకూలడంతో మదుపరులు ఆందోళన చెందుతున్నారు.నిఫ్టీ ట్రేడింగ్ 700 పాయింట్లకు పైగా నష్టాలతో ప్రారంభమవ్వగా.. 2300 పాయింట్లకు పైగా నష్టాల్లో సెన్సెక్స్ ట్రేడింగ్ మొదలైంది. ట్రేడింగ్ స్టార్టింగ్ సెషన్స్ లోనే భారీ నష్టాలు కనిపించడంతో బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఫార్మా, ఆటోమొబైల్ రంగాలు కూడా నష్టాల్లోనే ట్రేడ్ అవుతున్నాయి. సెన్సెక్స్ టాప్ 30 ఇండెక్స్ సూచీలో షేర్లన్నీ నష్టాల్లోనే ఉండటంతో దేశీయ స్టాక్ మార్కెట్లలో బ్లడ్ బాత్ కనిపిస్తోంది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమన్న నేపథ్యంలో స్టాక్ సూచీలు కుప్పకూలాయి. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులు, ముడి చమురు ధరల పెరుగుదల భారత స్టాక్ మార్కెట్లపై పెను ప్రభావాన్ని చూపాయి. సోమవారం ట్రేడింగ్‌లో దేశీయ సూచీలు భారీగా కుప్పకూలాయి. ముడి చమురు ధరలు పెరగడం వల్ల షేర్లు.. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి చెందిన షేర్ల లాభాల మార్జిన్లు తగ్గుతాయన్న భయంతో పతనమయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గేవరకు వోలటాలిటీ ఇలాగే కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.

# ఏఐతో ఆదాయం ఆర్జిస్తున్నారు





ఆర్టిఫిషియల్ ఇంటెలినెస్(ఏఐ) సాధారణ వినియోగంలోకి వస్తున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు పోతాయని, ముఖ్యంగా గణనీయమైన సంఖ్యలో వైట్-కాలర్ ఉద్యోగాలు ఉండవంటూ రకరకాల ఆందోళనలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉన్నాయి. అయితే, ఏఐ మానవ జీవితంతో ఎంత విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందో, దానికి అనుగుణంగా కొన్ని ఉద్యోగాలు పోతాయి, కొత్తవి పుట్టుకొస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ బ్యాంక్‌బజార్ ఆస్పిరేషన్ ఇండెక్స్ నిర్వహించిన ఓ అధ్యయనంలో ఏఐ ఇప్పటికే చాలామంది ఉద్యోగుల ఆర్థిక జీవితాలను మెరుగుపరిచిందని తేల్చింది. ఈ నివేదిక ప్రకారం, 22 నుంచి 45 ఏళ్ల వయస్సున్న ఉద్యోగుల్లో 40 శాతం కంటే ఎక్కువ మంది ఇప్పటికే ఏఐ కారణంగా తమ ఆదాయం, ఉత్పాదకత పెరిగిందని స్పష్టం చేస్తున్నారు. ఏఐ సాధనాలు ఎక్కువ ఆదాయం ఆర్జించేందుకు, మరింత సమర్థవంతంగా పనిచేయడానికి సహాయ పడుతున్నాయని 42 శాతం మంది చెప్పారు. ఇదే సమయంలో ఏఐ సంబంధిత మార్పుల వల్ల తమ ఆదాయంపై ప్రభావం పడిందని 12 శాతం మంది చెప్పగా, 8 శాతం మంది ఏఐ టూల్స్‌పై ఎక్కువ ఆధారపడటం వల్ల ఆర్థికంగా నష్టపోయినట్టు తెలిపారు. అయితే, ఏఐతో కలిసి పనిచేసేందుకు తమ స్కిల్స్ పెంచుకున్న వారు ఎక్కువ ప్రయోజనాలు పొందినట్టు నివేదిక స్పష్టం చేసింది. చాలామంది కెరీర్ మధ్యలో ఉన్న ప్రొఫెషనల్స్ తమ ఉద్యోగాల్లో ఏఐని ఉపయోగించడం వల్ల పనితీరు గతంలో కంటే బాగుందని ఎక్కువ మంది ఉద్యోగులు అంగీకరిస్తున్నారు. మరోవైపు, ఏఐ-సంబంధిత స్కిల్స్ లేదా అందుకు తగిన ప్రణాళిక లేనివారు తమ ఆదాయంపై ఆశలు సన్నగిల్లుతున్నట్టు చెబుతున్నారు. ఉద్యోగులతో పాటు కంపెనీలు కూడా క్రమంగా ఏఐ వినియోగాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాయని మరో నివేదికలో తేలింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా సంస్థలు ఏఐ ఉపయోగించి, కార్యకలాపాలను విస్తరించి ఆదాయం ఆర్జిస్తున్నాయి. సేల్స్‌ఫోర్స్ రూపొందించిన ఈ నివేదిక ప్రకారం, ఆటోమేటెడ్ సర్వీస్ చాట్‌బాట్స్, మార్కెటింగ్, కంటెంట్ కోసం కంపెనీలు ఎక్కువ ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఏఐ కోసం చేసిన ఈ ఖర్చు ద్వారా తమ ఆదాయం గణనీయంగా పెరిగిందని 90 శాతానికి పైగా కంపెనీలు స్పష్టం చేశాయి.

# ఈ చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే



అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై జరిపిన దాడుల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. అయితే ఈ ధరల పెరుగుదల కేవలం స్వల్పకాలికమేనని, ప్రపంచ భద్రత, శాంతి కోసం మనం చెల్లించే "చిన్న మూల్యం" మాత్రమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రుత్ సోషల్'లో ఒక పోస్ట్ చేశారు. 'ఇరాన్ అణు ముప్పు పూర్తిగా తొలగిపోయిన వెంటనే చమురు ధరలు వేగంగా పడిపోతాయి. అమెరికా, అలాగే ప్రపంచ భద్రత, శాంతి కోసం ఈ మాత్రం స్వల్పకాలిక ధరల పెరుగుదలను భరించడం చాలా చిన్న విషయం' అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించినప్పటి నుంచి చమురు ధరలు భారీగా పెరిగాయి. మార్చి 1983 తర్వాత ఒకే వారంలో ఈ స్థాయిలో ధరలు పెరగడం ఇదే తొలిసారి అని అంతర్జాతీయ మీడియా స్పష్టం చేసింది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం కారణంగా చమురు ఉత్పత్తి, రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి. దీంతో ఆదివారం నాటికి చమురు ధరలు ఏకంగా బ్యారెల్‌కు 100 డాలర్ల మార్క్‌ను దాటాయి. గత మూడున్నరేళ్ల కాలంలో చమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే ప్రథమం. ఇంధన ధరల పెరుగుదలపై అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ స్పందిస్తూ.. గ్యాస్ స్టేషన్ల వద్ద అమెరికన్లకు ఈ ధరల భారం మరికొన్ని 'వారాల పాటు' తప్పకపోవచ్చని అంగీకరించారు. అయితే, ఈ ఇబ్బంది నెలల తరబడి ఉండబోదని, కొద్ది వారాల్లోనే పరిస్థితులు చక్కబడతాయని ప్రజలకు భరోసా ఇచ్చారు.

# మోదీ, జిన్‌పింగ్‌ల భేటీ తర్వాత సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైంది




భారత్, చైనా దేశాలు ఒకరికొకరు ముప్పు అని భావించకుండా అభివృద్ధికి తోడ్పడే అవకాశంగా చూడాలని చైనా విదేశాంగ శాఖ మంత్రి వాంగ్ యీ అన్నారు. ఈ రెండు దేశాలు పరస్పరం ప్రత్యర్థుల్లా కాకుండా భాగస్వాములుగా ఉండాలని అన్నారు. వార్షిక మీడియా సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకుండా సంబంధాలను మెరుగుపరుచుకునే అంశంలో ఇరుదేశాలు కట్టుబడి ఉండాలని అన్నారు.పొరుగు దేశాలుగా, గ్లోబల్ సౌత్ సభ్యులుగా భారత్, చైనా దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉన్నాయని ఆయన అన్నారు. పరస్పర విశ్వాసం, సహకారం అనేవి రెండు దేశాల అభివృద్ధికి ప్రయోజనకరంగా ఉంటాయని అన్నారు. విభజనవాదం, ఘర్షణలు అభివృద్ధిని దెబ్బతీస్తాయని సూచించారు. రెండేళ్ల క్రితం కజాన్ వేదికగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల సమావేశం అనంతరం భారత్, చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయం మొదలైందని అన్నారు.గత ఏడాది తియాంజిన్‌లో మోదీ, జిన్‌పింగ్ మరోసారి భేటీ అయ్యారని, ఇది రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరిచాయని అన్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయికి చేరుకోవడం, ప్రజల మధ్య సంబంధాలు మెరుగుపడటం వంటివి ఇరుదేశాలకూ ప్రయోజనం చేకూర్చాయని అన్నారు. ఇరు దేశాలు సత్సంబంధాలు, స్నేహాన్ని కాపాడుకోవాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, స్థిరత్వం కొనసాగాలని, అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.

# సారీ చెప్పిన కొద్దిసేపటికే పొరుగు దేశాలకు ఇరాన్ వార్నింగ్

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా తన పొరుగు దేశాలపై జరిపిన దాడులకుఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ శనివారం క్షమాపణలుచెప్పిన విషయం తెలిసిందే. అయితే, కొద్ది గంటల్లోనే యూటర్న్ తీసుకుని..పక్క దేశాలకు ఇరాన్ వార్నింగ్ ఇచ్చింది. ఇరాన్ న్యాయవ్యవస్థ చీఫ్ మాట్లాడుతూ.. ఇరాన్‌కు శత్రువులుగా ఉన్న దేశాలకు.. తమ భూభాగాలను దాడులకు వినియోగించుకోడానికి అవకాశం కల్పిస్తున్న పొరుగు దేశాలపై దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. 'మన దేశంపై దాడులకు అవసరమైన స్థావరాలను శత్రువులకు అందిస్తున్న ప్రాంతీయ పొరుగు దేశాలను ఇస్లామిక్ రిపబ్లిక్ లక్ష్యంగా చేసుకోవడం కొనసాగిస్తుంది' అని ఆయన ఉద్ఘాటించారు. "ఇరాన్ సాయుధ దళాల నుంచి వచ్చిన ఆధారాలు పశ్చిమాసియాలోని కొన్ని దేశాల భౌగోళిక ప్రాంతాలు శత్రువుల వినియోగానికి బహిరంగంగా, రహస్యంగానో అనుకూలంగా ఉన్నాయని చూపుతున్నాయి" అని తాత్కాలిక నాయకత్వ మండలి సభ్యుడు అయిన ఘోలామ్‌హోస్సేన్ మొహ్సేని ఎజీ అన్నారు. 'ఈ లక్ష్యాలపై భారీ దాడులు కొనసాగుతాయి' అని ఆయన అన్నారు. కాగా, పెజిష్కియాన్ క్షమాపణలు చెప్పిన కాసేపటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్..వారిని ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇరాన్ తోక ముడిచిందని, ఇక అది ఎలాంటి దాడులు చేయలేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు, భారీ దాడులు తప్పవని హెచ్చరించారు. గతవారం అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో ఇరాన్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. ఈ క్రమంలో పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. అమెరికా మిత్రులైన గల్ఫ్ దేశాల్లో ఈ స్థావరాలు ఉండటంతో ఇరాన్ వాటిని టార్గెట్ చేసింది. దీంతో క్షిపణలు, డ్రోన్‌లతో విధ్వంసం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో పొరుగు దేశాలపై తాము

ఉద్దేశపూర్వకంగా దాడులు చేయలేదని ఇరాన్ శనివారం ప్రకటించింది. డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసే ఆలోచన తమకు లేదని క్షమాపణలు చెప్పింది. అంతేకాదు, మీ భూభాగాల నుంచి మాపై దాడులు చేయకుంటే తాము కూడా ఎలాంటి చర్యలకు పాల్పడమని ఇరాన్ అధ్యక్షుడు అన్నారు. దీనిపై తాత్కాలిక నాయకత్వ మండలి నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. కానీ, అంతలోనే మళ్లీ యూటర్న్ తీసుకోవడం గమనార్హం.

# ప్రపంచ దేశాలపై ఒత్తిడి తగ్గించేందుకే.. భారత్‌కు మినహాయింపునిచ్చాం



పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ చమురు మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాల నుంచి చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడటంతో ఇంధన ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.ఈ ఉద్రిక్త పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. చమురు ధరల పెరుగుదలపై తమకేమీ ఆందోళన లేదని.. పరిస్థితిని ఎదుర్కోవడానికి అమెరికా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో మాట్లాడిన ట్రంప్.. పెట్రోల్, డీజిల్ ధరల ఒత్తిడిని తగ్గించడానికి తమ ప్రభుత్వం వద్ద తగినన్ని వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. "మా దేశంలో అపారమైన చమురు నిల్వలు ఉన్నాయి. యుద్ధం వల్ల తలెత్తిన ఈ సమస్య చాలా త్వరగా పరిష్కారం అవుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత నెల చివరి నాటికి అమెరికా వద్ద దాదాపు 415 మిలియన్ బారెళ్ల వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని, అత్యవసరమైతే వాటిని వినియోగిస్తామని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. అంతేకాకుండా ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లిన నేపథ్యంలో.. భారత్‌కు అమెరికా స్వల్ప ఉపశమనం కలిగించింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసేందుకు భారత రిఫైనరీలకు 30 రోజుల తాత్కాలిక మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వెల్లడించారు. ఇదే విషయాన్ని తాజాగా ట్రంప్ గుర్తు చేస్తూ.. ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అయితే ఇప్పటికే సముద్ర మార్గంలో ఉన్న చమురు రవాణాకు మాత్రమే ఇది వర్తిస్తుందని, దీనివల్ల రష్యాకు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని కూడా ట్రంప్ పేర్కొన్నారు. భారత్ తమకు అత్యంత ముఖ్యమైన భాగస్వామి అని, భవిష్యత్తులో భారత్ అమెరికా నుంచి చమురు కొనుగోళ్లను పెంచుతుందని తాము ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. గతంలో రష్యా నుంచి చమురు కొన్నందుకు భారత్‌పై ట్రంప్ 25 శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే.

# ఎడిటోరియల్

## అస్తిత్వం కోసం ఇరాన్ పోరాటం

దశాబ్దాల పాటు పశ్చిమ దేశాల కళ్లలో కారంకొడుతూ.. మధ్యప్రాచ్యంలో ఒక తిరుగులేని శక్తిగా ఎదిగిన ఇరాన్ నేడు ఉనికి కోసం పోరాడుతున్నది. మొదటినుంచి అంతర్జాతీయ రాజకీయాల్లో ఇరాన్ రెండు అంశాలపై ఆధారపడింది. ఒకటి తన వద్ద ఉన్న అపారమైన క్షిపణి సంపత్తి.. రెండోది అగ్రరాజ్యాలైన రష్యా, చైనాల వెన్నుదన్ను.. కానీ, ఎవరూ ఊహించని విధంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడి చేయడం.. సుప్రీం లీడర్ ఖమేనీ నేలకొరగడంతో ఇరాన్ కోలుకోలేని విధంగా దెబ్బతింది. ఆ దేశంపై వైమానిక దాడులు జరుగుతున్నా.. ఇరాన్ మిత్ర దేశాలు మౌనంగా ఉండటం.. ఇరాన్ ప్రజలనే కాదు ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తోంది. రష్యా, చైనాతో పాటు మిత్ర దేశమైన భారత్ కూడా మౌనంగా ఉండటానికి కారణాలు ఏంటి? ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న రష్యాకు ఇరాన్ డ్రోన్లు, క్షిపణులు సరఫరా చేసిన మాట వాస్తవం. ఇప్పుడు ఇరాన్ కష్టాల్లో ఉన్నా.. రష్యా నేరుగా రంగంలోకి దిగడం లేదు. దీనికి ప్రధాన కారణం, ఇజ్రాయెల్‌తో రష్యాకు ఉన్న రహస్య దౌత్య సంబంధాలు.. సిరియాలో రష్యా ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండాలంటే ఇజ్రాయెల్ మద్దతు అవసరం. అందుకే పుతిన్ 'మధ్యవర్తి' పాత్ర పోషిస్తున్నారే తప్ప, ఇరాన్ తరపున యుద్ధం చేయడం లేదు. యుద్ధం మొదటిరోజు చేసిన గంభీర ప్రకటనలు కాస్తా మూడు, నాలుగు రోజులకు మధ్యవర్తి పాత్రకు పరిమితమయ్యాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో యుద్ధం వల్ల జరుగుతున్న నష్టాలపై వివరించినా.. ఇజ్రాయెల్ మాత్రం ఇరాన్‌లో చివరి క్షిపణిని ధ్వంసం చేయడంతో పాటు హౌతి, హెజ్బొల్లాలను నిర్వీర్యం చేసే వరకు దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. దీంతో ఈ యుద్ధం ఏప్రిల్ నెల మధ్య వరకు ఆగేలా లేదు.

చైనాకు ఇరాన్ ఒక చౌక చమురు వనరు మాత్రమే.. ఇరాన్‌తో 25 ఏళ్ల ఒప్పందం చేసుకున్నప్పటికీ, అమెరికా తో నేరుగా సైనిక ఘర్షణకు దిగడం చైనాకు ఇష్టం లేదు.. చైనా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఒడిదుడుకుల్లో ఉంది. అమెరికా ఆంక్షలకు భయపడి, చైనా బ్యాంకులు ఇరాన్‌తో లావాదేవీలను నిలిపివేస్తున్నాయి. చైనా ఇరాన్ విషయంలో ఒక్క అడుగు ముందుకు వేసినా.. ప్రపంచవ్యాప్తంగా చైనా ఆస్తులను సీజ్ చేసేందుకు అమెరికాకు తాళం ఇచ్చినట్టు అవుతుంది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, దేశ భద్రతకు భంగం కలిగించడాన్ని తాము సహించమని మొదటిరోజు చేసిన తీవ్రమైన ప్రకటన కాస్తా మూడు, నాలుగు రోజులకే చల్లబడింది. అయితే, అమెరికా మాత్రం చైనా రంగంలోకి దిగితే ఎక్కడ పరిస్థితి మారుతుందోనన్న భయంతో అఫ్గాన్ – పాక్ యుద్ధానికి తెర లేపింది. ఎందుకంటే చైనా ఇరాన్ సరిహద్దుల మధ్య అఫ్గాన్, పాక్ దేశాలు ఉంటాయి. ఆయుధాలు, ఇతర సామగ్రి సరఫరా చేసేందుకు సముద్ర జలాలు అంత సురక్షితం కాకపోవడంతో రోడ్డు మార్గాన చేరే వేసే అవకాశం ఉంటుంది. అందుకే అమెరికా ఇరాన్ యుద్ధానికి ముందు అఫ్గాన్, పాక్ మధ్య ఘర్షణ వాతావరణం సృష్టించింది. భారత్‌కు అటు ఇజ్రాయెల్ అత్యంత సన్నిహిత రక్షణ మిత్రుడు, ఇటు ఇరాన్ చారిత్రక.. వ్యూహాత్మక భాగస్వామి. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం విషయంలో భారత్ ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉంటుంది. మరోవైపు ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు భారత్‌కు ఇరాన్ ద్వారా ఆఫ్ఘనిస్తాన్, రష్యాకు దారిని ఇస్తుంది. అందుకే భారత్ ఇరాన్ యుద్ధం విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తున్నది. ఇప్పుడు భారత్‌కు అన్నింటికంటే ముఖ్యమైనది.. ఇండియా మిడిల్ ఈస్ట్, యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈసీ). ఇది భారత్ కలల ప్రాజెక్టు.. ఇది పూర్తయితే మిడిల్ ఈస్ట్ దేశాలతో పాటు యూరప్ వరకు భారత్ తన వ్యాపారాన్ని విస్తరిస్తుంది. ఇది ఇజ్రాయెల్ మీదుగా కొనసాగుతుండటంతో ఆ దేశం పూర్తి మద్దతు అవసరం ఉన్నది. అందుకే భారత్ ఇప్పటివరకు ఏ పక్షం వహించకుండా, 'చర్చల ద్వారానే పరిష్కారం' అని చెప్తూ వస్తున్నది. యుద్ధం వల్ల సమీకరణాలు మారితే ఈ ప్రాజెక్ట్ ఆగిపోయే ప్రమాదం ఉంది. ఈ కారిడార్‌ను కాపాడుకోవడానికి అమెరికా, సౌదీ అరేబియాతో భారత్ కలిసి పని చేయాల్సి ఉంటుంది. మరోవైపు యుద్ధం తర్వాత ఇరాన్‌లో పాలన గాడితప్పి.. చైనాపై ఆ దేశం ఆధారపడినా భారత్ కలలకు గండిపడే అవకాశం ఉన్నది. అందుకే ఈ వ్యవహారాన్ని భారత్ అత్యంత సున్నితమైన అంశంగా భావిస్తున్నది. మార్చి మూడో వారంలో లేదా ఏప్రిల్ మొదటి వారంలో భారత్ ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య మధ్యవర్తి పాత్ర పోషించే అవ కాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే గురువారం ఇరాన్ హార్ముజ్ జలసంధి నుంచి భారత్, చైనాలకు చమురు సరఫరాకు అంగీకరించింది. ఇరాన్ విషయంలో భారత్ మిత్ర ధర్మం పాటించకపోవడానికి మరో ముఖ్యమైన కారణం.. అరబ్ దేశాల్లో ప్రవాస భారతీయులు. వీరు దాదాపు 90 లక్షల మంది ఉన్నారు. యుద్ధంలో ఒకవైపు నిలబడితే వారందరి జీవనోపాధిని ఫణంగా పెట్టడమే అవుతుంది. ఒక్క రాజకీయ నిర్ణయం కోటి మంది కుటుంబాల్లో కల్లోలం రేపే ప్రమాదం ఉన్నది. భారత్‌కు మిత్రదేశం ఏది? అని దేశంలో ఎవరిని అడిగినా ముందుగా రష్యా అనే చెప్తారు. కానీ, ఇదంతా ఒకప్పటి మాట.. ఇప్పుడు ఏ దేశమైనా సొంత కాళ్లపై నిలబడాల్సిందే.. సొంత కండబలంతో శత్రువుకు బుద్ధి చెప్పా ల్సిందే. కష్టకాలంలో ఎవరో వస్తారని ఎదురు చూసే రోజు లు ఇప్పుడు కావని అర్థం చేసుకోవాలి. అగ్రరాజ్యాల నీడలో ఎదిగే శక్తులు, తుఫాను వచ్చినప్పుడు ఆ నీడ మాయమ వుతుందని గ్రహించాలి. ఇరాన్ యుద్ధం ముగింపు ఎలా ఉన్నా, 'అంతర్జాతీయ స్నేహం' అనే మాటకు ఇప్పుడు అర్థం పూర్తిగా మారిపోయింది. మూడో ప్రపంచ దేశాలన్నీ ఈ పరిమాణాలను ఓ గుణపాఠంలా తీసుకోవాలి.

# క్యాబేజీ శరీరానికి మంచిదే.. కానీ



క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్‌గా పరిగణిస్తారు. విటమిన్ సి, కె, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అయితే కొందరు మాత్రం దీనికి దూరంగా ఉండాలి.. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. క్యాబేజీని పోషకాల పవర్‌హౌస్ అని అంటుంటారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, బరువు తగ్గడంలో సహాయపడతాయి. క్యాబేజీ గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అయితే, క్యాబేజీ అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలను అందించదు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో ఉండే రాఫినోస్ అనే కార్బోహైడ్రేట్ జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల ఉబ్బరం, గ్యాస్ ఏర్పడవచ్చు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు, థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు(ముఖ్యంగా గాయిటర్), రక్తాన్ని పలుచబరిచే మందులు వాడేవారు క్యాబేజీని తినే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. క్యాబేజీలోని ఆక్సాలిక్ ఆమ్లం కిడ్నీ రాళ్లను ప్రభావితం చేయగలదు. గాయిట్రోజన్‌లు థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తాయి. గుండె సమస్యల కోసం రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకునే వ్యక్తులు కూడా క్యాబేజీ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. క్యాబేజీలో విటమిన్ కె అధికంగా ఉంటుంది. విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది మరియు రక్తాన్ని పలుచబరిచే మందుల ప్రభావాన్ని తగ్గించగలదు. ఇది రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి, ఇటువంటి మందులు వాడే వ్యక్తులు కేవలం వైద్యుల సలహాతో మాత్రమే క్యాబేజీని తమ ఆహారంలో చేర్చుకోవాలి. అలర్జీలు, ఉబ్బసం (ఆస్తమా) ఉన్నవారు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కూడా క్యాబేజీని మితంగా తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు. కొంతమందికి క్యాబేజీ తిన్న తర్వాత హిస్టామిన్ ప్రతిచర్య వల్ల చర్మంపై దద్దుర్లు, దురద లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగవచ్చు. ఈ ప్రతిచర్యలు అరుదుగా ఉన్నప్పటికీ, జాగ్రత్త వహించడం అవసరం. చివరగా, క్యాబేజీ ఆరోగ్యకరమైన కూరగాయ అయినప్పటికీ, పైన పేర్కొన్న ఆరోగ్య సమస్యలు ఉన్న కొన్ని వర్గాల ప్రజలకు ఇది హానికరం కావచ్చు. వైద్యుడి సలహా లేకుండా ఈ సమస్యలు ఉన్నవారు క్యాబేజీని తినకపోవడం మంచిది.


# ఖాళీ కడుపుతో కొబ్బరి నీళ్లు తాగితే..



వేసవి వచ్చిందంటే భానుడి భగభగలకు శరీరం త్వరగా అలసిపోతుంది. నీరసం, డీహైడ్రేషన్ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. ఇలాంటి సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం కొబ్బరి నీళ్లు. అయితే చాలా మంది వీటిని కేవలం దాహం తీర్చుకోవడానికో లేదా సరదాకో తాగుతుంటారు. వేసవి వేడి మొదలైంది. ఎండలు మండుతుంటే అందరికీ ముందుగా గుర్తొచ్చేది కొబ్బరి నీళ్లు. అధిక చెమట, నీరసం నుంచి ఉపశమనం పొందడానికి ఇది ప్రకృతి ప్రసాదించిన వరం. అయితే కొబ్బరి నీళ్లను ఎప్పుడు పడితే అప్పుడు కాకుండా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే కలిగే ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. డైటీషియన్ డాక్టర్ అనామిక కౌర్ వివరణ ప్రకారం.. కొబ్బరి నీళ్లు మన శరీరానికి ఒక నేచురల్ ఎనర్జీ డ్రింక్‌లా పనిచేస్తాయి.శరీరానికి రీ–హైడ్రేషన్: రాత్రిపూట నిద్రలో మన శరీరం కోల్పోయిన నీటిని తిరిగి నింపడానికి కొబ్బరి నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందులో ఉండే ఎలక్ట్రోలైట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. జీర్ణక్రియ మెరుగుదల: ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడుతుంది. ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. బీపీ నియంత్రణ: కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. చర్మ సౌందర్యం: శరీరం నుండి విషపూరిత వ్యర్థాలను తొలగించడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. అలసట తగ్గి శరీరం పునరుజ్జీవింపబడుతుంది.నిపుణుల ప్రకారం.. రోజుకు ఒక గ్లాసు కొబ్బరి నీళ్లు సరిపోతాయి. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం అత్యంత ఉత్తమం. అయితే ఏదీ కూడా అతిగా తీసుకోకూడదు. కొబ్బరి నీళ్లు ఎక్కువగా తాగితే శరీరంలో పొటాషియం స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. కొబ్బరి నీళు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ.. తీవ్రమైన మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా మధుమేహంఉన్నవారు వీటిని తమ డైట్‌లో చేర్చుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. కేవలం కొబ్బరి నీళ్లు తాగడమే కాకుండా.. సమయానికి నిద్రపోవడం, వ్యాయామం చేయడం, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం వల్ల ఈ సహజ పానీయం యొక్క పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు..

ఫిబ్రవరి నెలలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. వేసవి కాలం అంటేనే వడదెబ్బ, నీరసం, డీహైడ్రేషన్ వంటి సమస్యల సమాహారం. మన అజాగ్రత్త వల్ల ప్రాణాపాయ స్థితి కూడా తలెత్తే ప్రమాదం ఉంది. అందుకే ఎండల బారి నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి ఆహారపు అలవాట్లలో, జీవనశైలిలో కొన్ని కీలక మార్పులు చేసుకోవడం అవసరం. వేసవి తాపాన్ని తట్టుకుని ఆరోగ్యంగా ఉండటానికి నిపుణులు సూచనలేంటో చూద్దాం.. సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. బయటకు వెళ్లాలంటేనే జనం భయపడే పరిస్థితి నెలకొంది. శరీరంలో నీటి శాతం తగ్గిపోతే, అది వడదెబ్బకు దారితీస్తుంది. చాలా మంది దాహం వేస్తేనే నీళ్లు తాగుతారు, కానీ అది పెద్ద తప్పు. దాహంతో సంబంధం లేకుండా గంటకు ఒకసారి నీటిని తీసుకోవడం వల్ల మాత్రమే శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. ఎండాకాలంలో కేవలం నీళ్లు తాగడమే కాకుండా, మనం తీసుకునే ఆహారం కూడా మనల్ని రక్షిస్తుంది. తీసుకోవాల్సిన ఆహారాలు.. వేసవిలో శరీరానికి కావాల్సిన



ప్రధాన అంశం తేమ. పుచ్చకాయలు ఈ సీజన్‌లో అమృతంలా పనిచేస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల శరీరం తాజాగా ఉంటుంది. అలాగే కొబ్బరి బొండం నీళ్లు, తాజా పండ్ల రసాలు ఎలక్ట్రోలైట్లను అందిస్తాయి. మన సంప్రదాయ పానీయమైన 'మజ్జిగ'ను ప్రతిరోజూ డైట్‌లో చేర్చుకోవాలి. బయటకు వెళ్లేటప్పుడు వెంట ఒక నీళ్ల బాటిల్ ఉంచుకోవడం మర్చిపోవద్దు. మొలకెత్తిన గింజలు, తాజా ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాకుండా జీర్ణక్రియ కూడా సాఫీగా సాగుతుంది. తినకూడనివి.. ఎండకాలంలో కొన్ని రకాల ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి. ముఖ్యంగా రాత్రి పూట జంక్ ఫుడ్, నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలి. మాంసాహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. కాబట్టి మాంసాహారాన్ని వీలైనంత వరకు తగ్గించాలి. కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల శరీరంలోని నీటి శాతం తగ్గి డీహైడ్రేషన్ కు గురయ్యే అవకాశం ఉంది. ఫాస్ట్ ఫుడ్స్, మళ్లీ మళ్లీ వేడి చేసిన నూనెతో చేసిన పదార్థాల వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

# భారత్ శకం అనలేం

అహ్మదాబాద్: టీ20 ప్రపంచకప్ నిలబెట్టుకున్న తొలి జట్టుగా టీమ్‌ఇండియా రికార్డు సృష్టించింది. అంటే దీనర్థం పరిమిత ఓవర్ల క్రికెట్లో భారత్ శకం నడుస్తోందని అనుకోవచ్చా అంటే.. కోచ్ గంభీర్ కాదంటున్నాడు. ఆధిపత్యమే నిజమైతే గత మూడు వన్డే సిరీస్‌ల్లో రెండు కోల్పోయే వాళ్లం కాదని అన్నాడు. వరుసగా మూడు సంవత్సరాల్లో మూడు (2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్) ఐసీసీ ట్రోఫీలను గెలిచిన నేపథ్యంలో సహజంగానే కొందరు పరిమిత ఓవర్ల క్రికెట్లో భారత్ ఆధిపత్యాన్ని.. 1999, 2007 మధ్య ఆస్ట్రేలియా ఆధిపత్యంలో పోలుస్తున్నారు. అప్పుడు కంగారూ జట్టు వరసగా మూడు వన్డే ప్రపంచకప్‌లు నెగ్గింది. ఈ ఆధిపత్యం గురించి ప్రశ్నించినప్పుడు గంభీర్ స్పందిస్తూ.. "నేను వైట్‌బాల్ క్రికెట్ గురించి మాట్లాడను. వన్డే ఫార్మాట్లో గత మూడు సిరీస్‌ల్లో రెండు ఓడిపోయాం. ఇది టీమ్‌ఇండియా శకమైతే.. రెండు సిరీస్‌లు ఓడిపోయేది కాదు" అని అన్నాడు. "ఈ శకాల గురించి నేను పట్టించుకోను. దేశం తరఫున ఆడుతున్నప్పుడు ప్రతి మ్యాచూ గెలవాలనుకుంటాం. ప్రపంచకప్పైనా, ద్వైపాక్షిక సిరీస్ అయినా తేడా ఉండదు. అంతా ఒక్కటే" అని ప్రపంచకప్ ఫైనల్ అనంతరం గంభీర్ వ్యాఖ్యానించాడు.



**నేనున్నంత వరకు..:** తాను కోచ్‌గా ఉన్నంతవరకు ఆటగాళ్ల వ్యక్తిగత మైలురాళ్లకు సంబరపడడం ఉండదని గంభీర్ అన్నాడు. "నేను వాటిని పట్టించుకోను. ట్రోఫీలు ముఖ్యం. భారత క్రికెట్లో చాలా ఏళ్లు మైలురాళ్ల గురించి సంబరపడ్డాం. నేను కోచ్‌గా ఉన్నంతవరకు మేం వాటి గురించి మాట్లాడమని ఆశిస్తున్నా" అని చెప్పాడు. మైలురాళ్లకు కాకుండా ట్రోఫీ గెలిచినందుకే సంబరాలు చేయాలని మీడియాను గంభీర్ కోరాడు. ఈ విషయంలో తనది, కెప్టెన్ సూర్యది ఒకే అభిప్రాయం కావడం అదృష్టమని చెప్పాడు. సోషల్ మీడియా విమర్శలను తాను పట్టించుకోనని తెలిపాడు.

**ఈ కప్పు రాహుల్, వీవీఎస్‌కు అంకితం:** టీ20 ప్రపంచకప్‌ను తనకన్నా ముందు కోచ్ రాహుల్ ద్రవిడ్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అధిపతి వీవీఎస్ లక్ష్మణ్‌లకు గంభీర్ అంకితమిచ్చాడు. "ఈ ట్రోఫీని నేను ముందు రాహుల్ (ద్రవిడ్) బాయ్, ఆ తర్వాత లక్ష్మణ్‌కు అంకితమివ్వాలి. రాహుల్ భాయ్ భారత క్రికెట్‌ను మంచి స్థితిలో నిలిపాడు. తన హయాంలో ఎంతో చేశాడు. అందుకు అతడికి కృతజ్ఞతలు. లక్ష్మణ్ భారత క్రికెట్‌కు తెరవెనక నుంచి ఎంతో చేస్తున్నాడు. భారత క్రికెట్‌కు సీఓఈ ఎంతో మంది క్రికెటర్లను అందిస్తోంది" అని అన్నాడు. 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు ద్రవిడ్ కోచ్.

# భారత్ 2.. స్కాట్లాండ్ 2

## హాకీ ప్రపంచకప్ క్వాలిఫయర్స్

మహిళల హాకీ ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో సోమవారం స్కాట్లాండ్‌తో మ్యాచ్ (పూల్-బి)ను భారత్ 2-2తో డ్రాగా ముగించింది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున నవ్‌నీత్ కౌర్ (18వ), సునెలిటా తొపో (29వ) చెరో గోల్ కొట్టారు. స్కాట్లాండ్ జట్టులో హెథర్ మెక్ఎవాన్ (6వ), ఫియోనా బర్నెట్ (33వ) స్కోర్ చేశారు. చెరో రెండు గోల్స్ కొట్టాక.. జట్లు ఆధిక్యం కోసం గట్టిగా ప్రయత్నించాయి. అవకాశాలు సృష్టించుకున్నా.. స్కోర్ చేయలేకపోయాయి. ఆఖరి క్వార్టర్‌లో భారత్ అనేక పెనాల్టీ కార్నర్‌లు సాధించినా, సద్వినియోగం చేసుకోలేకపోయింది. భారత జట్టు నాలుగు పాయింట్లతో పూల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. తొలి మ్యాచ్‌లో 4-0తో ఉరుగ్వేను చిత్తు చేసిన భారత్.. తర్వాతి మ్యాచ్‌లో బుధవారం వేల్స్‌ను ఢీకొంటుంది. సోమవారం మరో పూల్-బి మ్యాచ్‌లో ఉరుగ్వే 3-2తో వేల్స్‌ను ఓడించింది. పూల్-ఎలో ఇంగ్లాండ్ 3-0తో కొరియాపై, ఇటలీ 3-0తో ఆస్ట్రియాపై నెగ్గాయి.



భారత్, స్కాట్లాండ్ మధ్య మ్యాచ్‌కు స్టార్ షట్లర్ పి.వి. సింధు ప్రత్యేక అతిథిగా హాజరైంది.

# బరిలో శ్రీకాంత్, ప్రణయ్

## నేటి నుంచే స్విస్ ఓపెన్

బాసెల్: స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్‌కు వేళైంది. మంగళవారం ఆరంభమయ్యే ఈ టోర్నీలో పురుషుల సింగిల్స్‌లో కిదాంబి శ్రీకాంత్, ప్రణయ్ బరిలో దిగుతున్నారు. తొలి రౌండ్లో జేసన్ గనావన్ (హాంకాంగ్)తో శ్రీకాంత్.. కొకి వటాంబే (జపాన్)తో ప్రణయ్ పోటీపడనున్నారు. తరుణ్ మన్నేపలి.. కెంటా నిషిమోటోను ఢీకొననున్నాడు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో కీట్ వెస్లీ-కుబో (సింగపూర్) జంటతో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ తలపడనుంది.. మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా, పురుషుల డబుల్స్‌లో అర్జున్-హరిహరన్ బరిలో ఉన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడుల కారణంగా మూడు రోజులు దుబాయ్‌లోనే చిక్కుకుని ఆల్ ఇంగ్లాండ్ టోర్నీకి దూరమైన పి.వి.సింధు.. స్విస్ ఓపెన్ నుంచి కూడా వైదొలిగింది.





ది బ్లఫ్ ప్రెస్ టూర్‌లో ప్రియాంక చోప్రా టోన్ సెట్ చేసింది

# రప్పాడించేస్తోన్న కీర్తి సురేష్!



టాలీవుడ్ లో కీర్తి సురేష్ జర్నీ ఎలా ప్రారంభమై ఎలాంటి టర్నింగ్ లు తీసుకుందో చెప్పాల్సిన పనిలేదు. -మహానటి- తర్వాత కెరీర్ ఒకలా సాగుతుందనుకుంటే? అందుకు భిన్నంగా ప్రయాణం మందుకు సాగింది. కేవలం డీసెంట్ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరవ్వాలనుకున్న అమ్మడి స్ట్రాటజీ కొంత వరకూ వర్కౌట్ అయింది. కానీ ఇలాగే కొనసాగితే మొదటికే ముప్పు వస్తుందని భావించిన అమ్మడు ఒక్కసారిగా ట్రాక్ మార్చేసింది. వడి వడిగా గ్లామర్ పాత్రల వైపు అడుగులు వేసింది. అదే సమయంలో వివాహం అవ్వడం కలిసొచ్చింది. అప్పటికే పెళ్లైన భామలకు ఇండస్ట్రీలో డిమాండ్ ఏర్పడటంతో? కీర్తి సురేష్ కి కూడా అవకాశాలు మెరుగు పడ్డాయి.మునుపటి కంటే కొత్త అవకాశాలు అందుకోవడంలో వేగం పుంజుకుంది. 2024 లో నాలుగు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. అటుపై ఏడాది రెండు సినిమాలతో అలరించింది. ఇదే సమయంలో బాలీవుడ్ ఎంట్రీ కూడా జరిగిపోయింది. అయితే డెబ్యూ అక్కడ ఆశించిన ఫలితాలు సాధించలేదు. అలాగని నటించిన సినిమాలన్నీ విజయం సాధించాయా? అంటే అదీ జరగలేదు. తన పాత్ర వరకూ న్యాయం చేసినా ఫైనల్ ఔట్ పుట్ ప్రేక్షకుల్ని నిరాశ పరిచింది. ఇందులో కీర్తి తప్పిందం ఎక్కడా కనిపించలేదు. తాజాగా అమ్మడి కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లు కనిపిస్తున్నాయి.

ప్రస్తుతం తమిళ్ లో -కన్నివేడి- అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో -తొట్టమ్- అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. తెలుగులో -రౌడీ జనార్దన- తోనూ బిజీగా ఉంది. ఇవి గాక వెంకటేష్ హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా పరిశీలిస్తున్నారు. ఇంత వరకూ ఈ జోడీ వెండి తెరపై కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఆజోడీపై ఆసక్తి నెలకొంది. అలాగే -మహేంద్రగిరి వానర-లోనూ అతిథి పాత్రలో నటిస్తోంది. తాజాగా కోలీవుడ్ లో మరో రెండు ప్రాజెక్ట్ లకు సైన్ చేసినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది.అలాగే హిందీలో కూడా ఓ సినిమాకు కమిట్ అయిందని ప్రచారం జరుగుతోంది. మాలీవుడ్ లో కూడా ఓ సీనియర్ స్టార్ కు జోడీగా నటిస్తుందని వార్తలొస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి అధికారికంగా విషయం వెల్లడి కావాల్సి ఉంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో కీర్తి సురేష్ ఇంత బిజీ గా మారుతుందని తాను కూడా ఊహించి ఉండదు. అమ్మడికి వెంకటేష్ ప్రాజెక్ట్ కీలకమైంది. ఇందులో వెంకీకి జోడీగా సెట్ అయితే గనుక మిగతా సీనియర్ హీరోల సరసన ఛాన్సులు అందుకో వడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే చిరంజీవి, రజనీకాంత్ లాంటి స్టార్స్ చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com